
ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -221 | పేజీలు - 12 వెల - 03/- | శుక్రవారం 21 నవంబర్ 2025

## గవర్నర్లు, రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై
# కాలపరిమితి విధించలేం



### సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు

- బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతి, గవర్నర్లకు కాలపరిమితి లేదు:
- అనవసర జాప్యం చేస్తే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చు
- 'డీమ్డ్ అసెంట్' అనే భావన రాజ్యాంగ విరుద్ధమని స్పష్టీకరణ
- ఆమోదం నిరాకరిస్తే బిల్లును అసెంబ్లీకి తిరిగి పంపాల్సిందే
- సీజేఐ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు



**నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపేందుకు ఎలాంటి కాలపరిమితి నిర్దేశించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, బిల్లుల ఆమోదంలో గవర్నర్లు అనవసరంగా, అంతులేని జాప్యం చేస్తే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చని, నిర్ణీత సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించవచ్చని తేల్చిచెప్పింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన రిఫరెన్స్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం తన అభిప్రాయాన్ని వెల్లడించింది. మిగతా 2లో...



# నితీశ్ ప్రమాణం

### 27మంది మంత్రులు కూడా ప్రమాణం
### ప్రమాణం చేయించిన గవర్నర్
### హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు



పాట్నా, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ మిగతా 2లో...

# తిరుమల కు రాష్ట్రపతి ముర్ము

తిరుమల, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
: రెండ్రోజుల పర్యటన నిమిత్తం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల చేరుకున్నారు. శ్రీపద్మావతి విశ్రాంతి గృహం వద్ద ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకీదేవి, భానుప్రకాశ్‌రెడ్డి, తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి.. రాష్ట్రపతికి స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. అంతకు ముందు రేణిగుంట విమానాశ్రయం నుంచి ద్రౌపది ముర్ము తిరుచానూరు వెళ్లి శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.



# సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

### వ్యక్తిగత హాజరు తో పూర్తయిన లాంఛనం
### జగన్ రాకతో అభిమానుల హల్‌చల్



హైదరాబాద్, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదుమిగతా 2లో...

## కె టి ఆర్ పై విచారణకు
# గవర్నర్ అనుమతి

### ఫార్ములా -కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి



హైదరాబాద్, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మిగతా 2లో...

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్

- ఇది ఇకముందూ కొనసాగుతుంది
- రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన
- స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డిజిపి



రంపచోడవరం, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. మిగతా 2లో...

# దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### తుపాను హెచ్చరికల నేపథ్యం
### క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల



2లో.

# నిఖత్ పసిడి పంచ్

- 9 స్వర్ణాలు కొల్లగొట్టిన భారత్
- మొత్తం 20 పతకాలతో అదుర్స్
- వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్

గ్రేటర్ నోయిడా: **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
వరల్డ్ బాక్సింగ్ కప్‌లో భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. మొత్తం 20 మంది బరిలోకి దిగితే.. అందరికీ పతకాలు లభించాయి. మనోళ్లు ఏకంగా 9 స్వర్ణాలతో అదరగొట్టారు. మహిళా బాక్సర్లు నిఖత్ జరీన్ (51 కిలోలు), మీనాక్షి హుడా (48 కి), ప్రీతి పవార్ (54 కి), జాస్మిన్ లంబోరియా (57 కి), పర్వీన్ (60కి), మిగతా 2లో...




# దేశమంతా సన్నబియ్యం ఇవ్వండి

- కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి సలహా
- రాష్ట్రంలో ఈ పథకం సక్సెస్ అయ్యిందని వెల్లడి
- దీనివల్ల బియ్యం ధరలు స్థిరపడ్డాయని వివరణ
- సీఎం విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి



2లో.

# నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. ఃాగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

# సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

(మొదటి పేజీ తరువాయి)

. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు సీబీఐ కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై కాలపరిమితి విధించలేం

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ నిర్ణయం తీసుకోకపోతే, కోర్టులే బిల్లుకు ఆమోదం తెలిపినట్లుగా భావించే "డీమ్డ్ అసెంట్" అనే భావన రాజ్యాంగ స్ఫూర్తికి, అధికారాల విభజన సిద్ధాంతానికి విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. ఇది న్యాయవ్యవస్థ కార్యనిర్వాహక విధులను స్వీకరించినట్లే అవుతుందని అభిప్రాయపడింది.

అదే సమయంలో, ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ ఒక బిల్లుకు ఆమోదం నిరాకరిస్తే, దానిని తప్పనిసరిగా అసెంబ్లీకి తిరిగి పంపాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా చేయకుండా తన వద్దే అట్టిపెట్టుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. గవర్నర్ల విచక్షణాధికారాల వినియోగంపై న్యాయసమీక్ష చేయలేనప్పటికీ, వారు సుదీర్ఘకాలం పాటు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉంటే మాత్రం కోర్టులు జోక్యం చేసుకోవచ్చని తెలిపింది.గవర్నర్లకు కాలపరిమితి విధించడంపై గతంలో తమిళనాడు గవర్నర్ కేసులో ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాష్ట్రపతి ఈ రిఫరెన్స్ చేశారు. దీనిపై పది రోజుల పాటు విచారణ జరిపిన ధర్మాసనం, ఈ మేరకు స్పష్టతనిచ్చినట్లు లైవ్‌లా తన కథనంలో పేర్కొంది. ఈ తీర్పుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తరచూ తలెత్తుతున్న ఈ వివాదానికి తెరపడినట్లయింది.

# బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

## 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం

అమరావతి, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రాబోయే 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశాలు ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు తుపాను ప్రమాదం పొంచి ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడి పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ వాయుగుండంగా బలపడే అవకాశంముందని పేర్కొన్నారు.

కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రాబోయే 24 గంటల్లో ప్రకాశం, బాపట్ల,కృష్ణా, తిరుపతి, చిత్తూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడవచ్చని తెలిపారు. శని, ఆదివారాల్లో ఓ మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు. అల్లూరి జిల్లా జి.మాడుగులలో4.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ముంచంగిపట్టులో 5.8, చింతపల్లిలో 6.8, దుంబ్రిగూడలో 7.8 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

-----

# నకిలీ సంస్థలకు విరాళాలు ఇవ్వొద్దు: టిటిడి చైర్మన్

తిరుమల, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ హిందు హెరిటేజ్ ఫౌండేషన్,షేవ్ టెంపుల్స్ డాట్ ఆర్గనైజేషన్ పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.నవంబర్ 29న తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# కల్తీ నెయ్యి కేసులో వైవి విచారణ

హైదరాబాద్, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

: టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సిపి పార్టీ నేత వైవి సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఎ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్ తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవీ సుబ్బారెడ్డిని విచారించారు.



# కె టి ఆర్ పై విచారణకు గవర్నర్ అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్స్ట్ జెన్ భరించింది.

# దేశమంతా సన్నబియ్యం ఇవ్వండి

## కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి సలహా

హైదరాబాద్ **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణలో అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతమైందనీ, దీన్ని దేశమంతా విస్తరింపచేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషికి సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామనీ, దీనివల్ల పీడీఎస్ బియ్యం రీ సైక్లింగ్ తగ్గి, బహిరంగ మార్కెట్లో ధరలు స్థిరపడ్డాయని వివరించారు. ప్రజలు తినే బియ్యాన్ని పంపిణీ చేయటంతో ఈ పథకం ఆశించిన లక్ష్యం నెరవేరిందని చెప్పారు. దీనిపై కేంద్రంమంత్రి ప్రహ్లాద్‌జోషీ స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చేలా నిర్ణయం తీసుకుటుందని హామీ ఇచ్చారు. గురువారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఆయనతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే



రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రానికి తగిన సహాయ సహకారాలు అందించాలంటూ సీఎం పలు అంశాలను కేంద్రమంత్రి వద్ద ప్రస్తావించారు. 2024-25 రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కోటా పెంచాలని కోరారు. పీడీఎస్ కింద సరఫరా చేసిన లెవీ రైస్‌కు సంబంధించిన రూ.1,468 కోట్ల సబ్సిడీ విడుదల చేయాలన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన (పీఎంజీకేఏవై) అయిదో దశకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.343.27 కోట్ల సబ్సిడీని కూడా విడుదల చేయాలని కోరారు. 2024-25 ఖరీఫ్ కస్టమ్ మిల్లింగ్ రైస్ వ్యవధి పొడిగించాలనీ, ఎఫ్‌సీఐ గోదాముల్లో నిల్వ ఇబ్బందులను అధిగమించేందుకు అదనపు బాయిల్డ్ రైస్ ర్యాక్‌లు కేటాయించాలని, రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిల్వ సామర్థ్యం పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

2025-26 ఖరీఫ్‌లో అత్యధికంగా 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని 80 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని కోరారు. ఈ డిమాండ్లన్నింటిపై కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషీ సానుకూలంగా స్పందించారు. త్వరలో వీటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్ అవసరం తగ్గిందనీ, అందువల్ల మిల్లింగ్‌కు అనువైన ముడి బియ్యం రకాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో మిగులు ధాన్యం నిల్వలను సమర్థంగా నిర్వహించేందుకు ఎగుమతి అవకాశాలను పరిశీలించుకోవాలని సూచించారు.



(మొదటి పేజీ తరువాయి)

# నిఖత్ పసిడి పంచ్

అరుంధతి చౌధరి (70 కి), నూపుర్ షెరాన్ (80o కి)తోపాటు సచిన్ (60 కి), హితేష్ (70 కి) పసిడి కాంతులీనారు. మొత్తంగా భారత్ (9 బంగారు, 6 రజత, 5 కాంస్య) 20 పతకాలు సాధించింది. గురువారం జరిగిన ఫైనల్లో నిఖత్ 5-0తో గువా యి గ్జువాన్ (చైనీస్ తైపీ)ని మట్టికరిపించింది. పారిస్ ఒలింపిక్స్ రౌండ్-16లో ఓటమి తర్వాత వరల్డ్ చాంపియన్ నిఖత్ తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకుంది. వేగంగా కదులుతూనే పవర్ పంచ్‌లతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. ప్రతి రౌండ్‌లోనూ సాంకేతికంగా మెరుగైన ప్రదర్శన కనబర్చింది. ఈ పోటీల్లో నిఖత్ ఆడింది 2 బౌట్లు మాత్రమే. బై లభించడంతో ఆమె నేరుగా సెమీసలో తలపడింది. ఇక మీనాక్షి 5-0 తో ఆసియా చాంపియన్ ఫర్జోనా ఫొటిలోవా (ఉజ్బెకిస్థాన్)పై, అరుంధతి 5-0తో జొకిరోవా (ఉజ్బెకిస్థాన్)పై, ప్రీతి 5-0తో సిరిన్ చర్రా బి (ఇటలీ)పై, నూపుర్ 3-2తో సోతిమ్‌బయేవా (ఉజ్బెకిస్థాన్)పై, వరల్డ్ చాంపియన్ జాస్మిన్ 4-1తో పారిస్ ఒలింపిక్స్ పతక విజేత ఉ షి (చైనీస్ తైపీ)పై, పర్వీన్ 3-2తో అయాక తగుచి (జపాన్)పై గెలిచి స్వర్ణాలు నెగ్గారు. అయితే, 80 కిలోల విభాగంలో కజ్మర్స్కా (పోలెండ్) చేతిలో ఓడిన పూజారాణి రజతానికే పరిమితమైంది. పురుషుల విభాగం ఫైనల్లో సచిన్ 5-0తో సీట్‌బెక్ (కిర్గిస్థాన్)పై, హితేష్ 3-2తో నూర్‌బెక్ (కజకిస్థాన్)పై నెగ్గి స్వర్ణాలు సాధించారు. జాదూమణి (50 కి), పవన్ బర్త్వాల్ (55 కి), అవినాష్ (65 కి), అంకుష్ (80), నరేందర్ (90o కి) తుది పోరులో ఓడి రజతాలు దక్కించుకొన్నారు. ప్రతి ఒక్కరికీ పతకం: భారత్‌నుంచి మహిళలు, పురుషుల విభాగాల్లో పదేసి మంది చొప్పున 20 మంది దిగారు. వీరిలో ప్రతిఒక్కరూ పతకం సాధించారు. మహిళలకు 7 స్వర్ణాలు, 1 రజతం, 2 కాంస్యాలు లభించాయి. పురుషులు 2స్వర్ణాలు, 5 రజతాలు, 3 కాంస్యాలు కైవసం చేసుకున్నారు.

**టాప్ బాక్సర్లు దూరం..**

అగ్రశ్రేణి బాక్సర్లు చాలా మంది ఈ ఈవెంట్‌కు దూరం కావడంతో టోర్నీ కళతప్పింది. బాక్సింగ్ పవర్‌హౌస్‌లైన కజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌లు తృతీయ శ్రేణి జట్లను బరిలోకి దించడంతో మనోళ్లకు పెద్దగా పోటీ ఎదురుకాలేదు.

# దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## తుపాను హెచ్చరికల నేపథ్యం -తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా

## క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల

గుంటూరు, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్డ ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల



రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు దాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం దాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండి తులసి, తాడేపల్లి తహసిల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
శుక్రవారం 21 నవంబర్ 2025

# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం అస్సలు సహించబోము

### :కమిషనర్ విశ్వనాథ్ -నగరంలో పారిశుద్ధ్యంపై అకస్మిక తనిఖీలు

### 3 శానిటేషన్ సిబ్బందిపై చర్యలు, 52 ప్రమాదకర శునకాల తరలింపు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)**



కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యాన్ని వీడి ప్రజా ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. గురువారం ఆయన లక్ష్మీనగర్, మద్దూర్నగర్, ప్రకాశ్‌నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ చెన్నయ్యతో పాటు ఇద్దరు శానిటేషన్ కార్యదర్శులపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నగరంలో 100 శాతం డోర్‌టూ–డోర్ చెత్త సేకరణ జరుగాలని, ఫిర్యాదులు వచ్చిన తర్వాత కాకుండా ముందస్తుగా సిబ్బంది క్షేత్రస్థాయిలో కనిపిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అదే విధంగా, వివిధ ప్రాంతాల్లో ప్రజలపై దాడి చేస్తున్న 52 ప్రమాదకర వీధి శునకాలను గార్గేయపురం డంప్‌యార్డుకు తరలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, కార్పొరేటర్ రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడులో ముగిసిన 58వ గ్రంథాలయ జాతీయ వారోత్సవాలు

### -గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి నిరంతర విజ్ఞాన కేంద్రాలు

### :-నిజాముద్దీన్(ఎంపియుపి ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం).



**పాములపాడు నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి సి.వి. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్.ఎం- నిజాముద్దీన్ మరియు జిల్లా పరిషత్ తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాసులు లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీయుపి ఉర్దూ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం- నిజాముద్దీన్, జడ్పీ హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు శ్రీనివాసులు లు మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రతి ఒక్కరికి విజ్ఞాన బండాగారాలు అని అన్నారు. ఈ గ్రంథాలయాలలో రకరకాల పుస్తకాలు, దినపత్రికలు, వార పత్రికలు, నవలలు, చరిత్ర పుస్తకాలు ఈ విధంగా చాలా అందుబాటులో ఉంటాయన్నారు. కనుక విద్యార్థులు, గ్రామ ప్రజలు, నిరుద్యోగులు ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వెళ్లి పుస్తక పఠనం చేసి, తన విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, మరియు ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు వారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠకులు వీరన్న, నాగిరెడ్డి , వెంకటేశ్వర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగిందని గ్రంథాలయ అధికారి-సి.వి.కృష్ణారెడ్డి తెలిపారు.

# జిల్లా జైలు మరియు మహిళా జైలు తనిఖీ

### ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం లీగల్ ఎయిడ్ క్లినిక్స్‌పై అవగాహన కల్పించిన జిల్లా న్యాయ సేవాధికారి


**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)**



జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి. కబర్థి సూచనల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గురువారం జిల్లా పురుషుల జైలు మరియు మహిళా జైలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైల్లో ఏర్పాటు చేసిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను పరిశీలించి, ఖైదీలకు అందుతున్న న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. ఈ క్లినిక్‌లో ఒక అడ్వకేట్ మరియు ఒక ప్యారా లీగల్ వాలంటీర్ పనిచేస్తారని, వారు ఖైదీలకు అవసరమైన న్యాయ సహాయాన్ని అందిస్తారని జడ్జి వివరించారు. అలాగే న్యాయవాది లేని ఖైదీలకు ఉచిత న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్లు పైబడినవారికి, అనారోగ్యంతో బాధపడుతున్న ఖైదీలకు వేగవంతమైన న్యాయ సహాయం, త్వరితగతిన బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం, రేషన్, ఆరోగ్య పరిరక్షణ చర్యలు పరిశీలించారు. కోర్టు వాయిదాలకు ఖచ్చితంగా హాజరుకావాలని ఖైదీలను ఆదేశించారు. ఖైదీలకు ఏవైనా సమస్యలు ఉన్నా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అలాగే లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నంబర్ 15100 పై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, లీగల్ ఎయిడ్ న్యాయవాది శివరాం మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# హుసేనాపురం సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో





**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)**గురువారము ఓర్వకల్లు మండలం హుసేనాపురం గ్రామంలో, ఎంపీడీవోవన్ అండ్ టూ సచివాలయాలను సందర్శించడం జరిగింది, బయోమెట్రిక్ అటెండెన్స్ పి ఆర్ వన్ అండ్ ఆఫ్ ఐవిఆర్ఎస్ కాల్స్ హౌసింగ్ తదితర అంశాలపై సచివాలయ సిబ్బందితో చర్చించడం జరిగింది. అలాగే ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి అవేర్నెస్ క్యాంపెయిన్ చేయడం జరిగింది గ్రామంలో చెత్త బండి గురించి ఎంపీడీవో గ్రామస్తులతో చెత్త బండి మీ ఇంటి ముందరకి వస్తుందా లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు

# మాధవరం పోలీస్ స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

### కేసుల పురోగతి, రోడ్డుప్రమాదాల నివారణ చర్యలు,- డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక దృష్టి

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)**





మాధవరం పోలీసు స్టేషన్‌ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గురువారం వార్షిక తనిఖీ చేశారు. స్టేషన్‌లో నమోదైన కేసుల రికార్డులను పరిశీలించిన ఆయన, పెండింగ్ కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టు వివరాలు, దర్యాప్తుల పురోగతిని వివరంగా అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై కూడా ఎస్పీ విచారణ జరిపారు. డ్రంకెన్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లపై కఠిన చర్యలు తీసుకుని నిరంతర తనిఖీలు నిర్వహించాలని అన్నారు. కేసులు నమోదు చేసి, నేరస్తులు శిక్షలు పొందేలా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే ప్రాపర్టీ కేసులను త్వరితగతిన చేధించి, రికవరీలు జరగేలా చూడాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించి, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పోలీసు స్టేషన్‌ను ఆశ్రయించే బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, వారికి తగిన పరిష్కారం చూపాలని సూచించారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సైబర్ నేరాలు మరియు మహిళల హక్కులపై ప్రజల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.
ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు డీఎస్పీ ఎం.ఎన్. భార్గవి, డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, మంత్రాలయం సీఐ రామాంజులు, మాధవరం ఎస్సై విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం సర్కిల్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీ

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)**





కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గురువారం మంత్రాలయం సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించి వార్షిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలో నమోదైన కేసుల రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. సర్కిల్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తుల పురోగతిపై కేసు ఫైళ్లను క్షుణ్ణంగా చూడటం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై కూడా అధికారులు నుంచి వివరాలు తెలుసుకున్నారు. డ్రంకెన్ డ్రైవింగ్ మరియు ఓపెన్ డ్రింకింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కఠినంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు కేసులు నమోదు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ప్రాపర్టీ కేసులు చేధించాలని, రికవరీలపై దృష్టి పెట్టాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలపరుస్తూ, స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులకు తక్షణ పరిష్కారం అందించాలని ఎస్పీ వివరించారు. సర్కిల్ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనీ, సైబర్ నేరాలు మరియు మహిళా రక్షణ చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచనలు ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డీఎస్పీ ఎం.ఎన్. భార్గవి, డీసీఆర్‌బీ సీఐ గుణశేఖర్ బాబు, మంత్రాలయం సీఐ రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

# పనితీరు మెరుగుపరచాలి లేదంటే చర్యలు తప్పవు

### అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ -పారిశుద్ధ్య పర్యవేక్షకులతో సమీక్ష ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి,

### ట్రేడ్ లైసెన్స్ వసూళ్లలో వేగం పెంచాలని ఆదేశాలు







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)**
స్వచ్ఛత పనుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని, లేకపోతే చర్యలు తప్పవని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ హెచ్చరించారు. గురువారం ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులతో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ పురమిత్ర, పీజీఆర్ఎస్, పత్రికల్లో వచ్చే ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. సామూహిక మరుగుదొడ్ల శుభ్రత రోజూ తప్పనిసరిగా జరగాలని, డోర్ టు డోర్ తడి%-%పొడి చెత్త సేకరణలో ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని స్పష్టం చేశారు. కొన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత పనులు అధ్వాన స్థితికి చేరడంతో అసహనం వ్యక్తం చేశారు. కార్మికుల మొబైల్ ఆధారిత హాజరు నమోదు చేయని కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దానిపై స్పష్టీకరణ కోరారు. బ్లాక్ స్పాట్ ప్రాంతాల శుభ్రత, సచివాలయ పరిధిలోని దుకాణాల వివరాలపై స్పష్టత లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. డెంగీ కేసులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శుభ్రత పనులు నిర్లక్ష్యం చేయడం తీవ్రంగా తప్పుపట్టారు. ట్రేడ్ లైసెన్స్ వసూళ్లను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై తనిఖీలు, జరిమానాలు తప్పనిసరిగా విధించాలని ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పూడికతీత పనులు నిరంతరంగా కొనసాగాలని అన్నారు. ఎంహెచ్ఓ నాగశివ ప్రసాద్ మాట్లాడుతూ కమిషనర్ సూచనలను అన్ని విభాగాలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రధాన రహదారులు, పాఠశాలలు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాల వద్ద ప్రత్యేక శ్రద్ధతో పరిశుభ్రత పనులు చేయాలని తెలిపారు. మొండి ట్రేడ్ లైసెన్స్ వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలపై కలెక్టర్ ఏ.సిరి ఆకస్మిక తనిఖీ

### రోగుల సేవలపై వివరాలు సేకరణ న్యూరాలజీ-యూరాలజీ ఓటీలు డిసెంబర్ చివరినాటికి పూర్తి చేయాలని ఆదేశాలు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)**
కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అనే విషయంపై జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. క్యాజువాల్టీ ఎమర్జెన్సీ వార్డు, మేల్ ఓపీ, క్రిటికల్ ఎమర్జెన్సీ వార్డు, సూపర్ స్పెషాలిటీ బ్లాక్, న్యూ డయాగ్నొస్టిక్ బ్లాక్‌లను పరిశీలిస్తూ వైద్య సేవల స్థితిగతులపై అడిగి తెలుసుకున్నారు.
క్యాజువాల్టీ వార్డులో చికిత్స పొందుతున్న చిన్న కేశవ, కొండయ్య, షేక్ ఫాతిమా, రామచంద్రుడు వంటి పేషెంట్‌ల బంధువులతో మాట్లాడిన కలెక్టర్, వైద్యుల స్పందన, మందుల ఇవ్వడం, అడ్మిట్ చేసిన పరిస్థితులు వంటి విషయాలను తెలుసుకున్నారు. రోగుల బంధువులకు ధైర్యం చెబుతూ, త్వరగా కోలుకుంటారని భరోసా ఇచ్చారు. జనరల్ మెడిసిన్ ఓపీని పరిశీలించిన కలెక్టర్, శీతాకాలంలో ఎక్కువగా వచ్చే సీజనల్ వ్యాధుల



గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మేల్ ఓపీ విభాగాన్ని పరిశీలిస్తూ పేషెంట్ కేస్ షీట్, డయాగ్నోసిస్, ఐపీ నంబర్ల ఎంట్రీలు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. ఓపి రిజిస్టర్లను ప్రత్యేకంగా నిర్వహించి కేసుల వివరాలు నమోదు చేయాలని చెప్పారు.
టాయిలెట్ల మరమ్మతులకు ఎస్టిమేట్లు సిద్ధం చేసి ఫైల్ పంపించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్‌కి సూచించారు.
సూపర్ స్పెషాలిటీ బ్లాక్‌లో న్యూరాలజీ, యూరాలజీ ఓటీ థియేటర్ల పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రి ప్రాంగణంలో పేరుకున్న స్క్రాప్‌ను తక్షణమే తొలగించాలని, లేదంటే ఇన్ఫెక్షన్ ప్రమాదం పెరుగుతుందని హెచ్చరించారు.
డయాగ్నొస్టిక్ బ్లాక్‌లోని సీటీ స్కాన్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎఫ్ఆర్ఎస్ మరియు క్రిటికల్ కేర్ బ్లాక్ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.
తరువాత కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థినుల వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్, విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.
కార్యక్రమంలో సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. లక్ష్మీ బాయ్, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# భారత విప్లవోద్యమ ప్రతిఘటనా పోరాట రూపశిల్పి

## ఘనంగా కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ -"కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి ఏరిన రచనలు"పుస్తక ఆవిష్కరణ

### సిపిఐ (ఎం - ఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు




అమరుడు కా..చంద్రపుల్లారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా తన "ఏరిన రచనలు" పుస్తకం ఆవిష్కరించిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు

**హైదరాబాద్ ప్రతినిధి, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం - ఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతిఘటనా పోరాట రూపశిల్పి "కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి ఏరిన రచనలు"పుస్తక ఆవిష్కరణ సభను ఏర్పాటు చేశారు.వర్ధంతి సభకు ముఖ్య అతిథులుగా కామ్రేడ్ ఎస్.వెంకటేశ్వరరావు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,కామ్రేడ్ వి.కె. పటోల్ (ఝార్ఖండ్)సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు,కామ్రేడ్ వేములపల్లి వెంకట్రామయ్య ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు,కామ్రేడ్ పి.ప్రసాద్ సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమొక్రసీ ఏ.పి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, కామ్రేడ్ జె.వి.చలపతిరావుసిపిఐ(ఎం-ఎల్) న్యూడెమొక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,కామ్రేడ్ బి.ప్రదీప్ ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు, కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లుసిపిఐ(ఎం-ఎల్) న్యూడెమొక్రసీ ఏ.పి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,కామ్రేడ్ టి.సుధాకర్ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ ఏ.పి రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,కామ్రేడ్ ఆవునూరి మధు సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, కామ్రేడ్ టి.శ్రీనివాస్ ఐఎఫ్ టియు జాతీయ ప్రధాన కార్యదర్శి,కామ్రేడ్ జి.ఝాన్సీ పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్, కామ్రేడ్ కె.గోవర్ధన్ సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమొక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,కామ్రేడ్ వి.సంధ్య పిఓడబ్ల్యు జాతీయ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. విప్లవోద్యమంలో అసువులు బాసిన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి జోహార్లు అర్పించారు.

**వలస రాజ్యపాలనకి వ్యతిరేకంగా పోరాటాలు**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు విప్లవకారుల అగ్ర నాయకులలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రముఖులు. కామ్రేడ్ సి.పి.గా విప్లవోద్యమంలో చెరగని ముద్ర వేసుకున్నారాయన. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో మద్రాసు ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతూ, విద్యార్థుల సమస్యలపై ఉ ద్యమాలు చేసేవాడన్నారు. వలస రాజ్యపాలనకి వ్యతిరేకంగా పోరాటాలు సాగించాడనీ, కమ్యూనిస్టుల నేతృత్వంలో రష్యాలో రాజ్యాధికారం కోసం జరిగిన పోరాటాలు, మన జాతీయోద్యమంపై గొప్ప ప్రభావాన్ని కలిగించాయన్నారు.దేశం సంపూర్ణ స్వాతంత్రం సాధించాలంటే, జాతీయోద్యమానికి కమ్యూనిస్టు పార్టీ నేతృత్వం వహించాలని కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి భావించాడన్నారు. దానితో తన చదువుకు స్వస్తి చెప్పి కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలక కర్తవ్యాన్ని ఎంచుకున్నాడన్నారు. 1944 లో పోరాటాలలో భాగస్వామ్యమై ఆంధ్ర రాష్ట్రంలోని కర్నూలు జిల్లా పార్టీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టాడన్నారు.

**విప్లవోద్యమ నిర్మాణం కొరకు అజ్ఞాతం**

1947లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికై సరిహద్దు జిల్లాలో కొనసాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోనూ పాల్గొన్నాడన్నారు. దాని సరిహద్దు నల్లమల అడవికి ఉద్యమ విస్తరణకు కృషి చేసి సిపిఐ (ఎం) లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగా కొనసాగాడన్నారు. ఈ పార్టీ నుండి విప్లవకారులు వేరుపడి విప్లవోద్యమ నిర్మాణానికి పూనుకున్నారన్నారు. కామ్రేడ్ పుల్లారెడ్డి గోదావరి లోయ ఫారెస్టు ఉద్యమ బాధ్యతలు చేపట్టి గోదావరి లోయలో విప్లవోద్యమ నిర్మాణం కొరకు అజ్ఞాతంగా వుంటూ, చివరి శ్వాస వరకూ రహస్యంగానే కొనసాగాడన్నారు. 1977 నుండి 1984 నవంబర్ 9న అసువులుబాసే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు-లెనినిస్టు) ప్రధాన కార్యదర్శిగా కొనసాగాడని గుర్తుచేశారు. 1952లో నందికొట్కూరు శాసనసభ నియోజకవర్గం నుండి భారత కమ్యూనిస్టు పార్టీ తరుపున పోటీ చేసి గెలిచాడన్నారు. మద్రాసు అసెంబ్లీలో తన ప్రాంతానికి చెందిన భూములకు నీరు కేటాయింపు చేయాలని "కృష్ణా-పెన్నార్ " నదీ జలాల సమస్యపై ఆరు గంటలు అద్భుతంగా ప్రసంగించాడు. దాన్ని ఆ తర్వాత అక్కడి పార్టీ "రాయలసీమ ప్రజల గోడు" పేరిట పుస్తకంగా ప్రచురించిందన్నారు. తన రచనలు, ఉపన్యాసాలు కార్యకర్తలను ఉత్తేజపరుస్తాయి. విజ్ఞానవంతం చేస్తాయి. విప్లవ బాటలో సాగడానికి అవగాహన పెంచుతాయి. కార్యాచరణకు పురిగొల్పుతాయి. సృజనాత్మకతతో సాగుతాయి. అంతర్జాతీయ పరిణామాలపై ఆయన చేసిన విశ్లేషణను, వ్యాఖ్యానాలను, పదునైన విమర్శను మేధావులు సైతం కొనియాడతారు.

**కామ్రేడ్ సిపి విజ్ఞానఖని, తరగని అనుభవాల గని**

భారతదేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయవంతం చేయటానికి పురోగమించేయటానికి కామ్రేడ్ సి.పి తన కాలమంతా కృషిచేశారు. ఆయన నుండి మనం చాలా నేర్చుకోవాలి. ఆయన ప్రబోధించిన లోతైన సైద్ధాంతిక అవగాహనను, ఆయన సాహసోపేతమైన ఆచరణను మనం నేర్చుకోవాలి. విప్లవోద్యమం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను అధిగమించటానికి కామ్రేడ్ సి.పి లాగా తీవ్రమైన సైద్ధాంతిక అధ్యయనాన్ని కఠిన పరిస్థితులలోనూ పట్టుదలతో ఆయన సాగించిన ఆచరణతోనూ జోడించాలి. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ప్రతిఘటనా పోరాట రూపశిల్పి. గొప్ప విజ్ఞానవేత్త, మార్క్సిస్ట్-లెనినిస్ట్ సిద్ధాంతకర్త, ప్రజల్ని ఆకట్టుకునే వక్త, మంచి రచయిత, ఉద్యమ నిర్మాత. దేశమంతా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మహా విప్లవోద్యమ నేత, సిద్ధాంతం- ఆచరణ, క్యాడర్-లీడర్ అన్నీ మేళవించుకున్న గొప్ప ప్రతిభా పాటవాలు కలిగిన విప్లవ సారథి. కామ్రేడ్ సిపి విజ్ఞానఖని, తరగని అనుభవాల గని అని కొనియాడారు. భారత కమ్యూనిస్టు ఉద్యమంలోని, ప్రత్యేకించి నక్సల్బరి తరంలోని మొదటి తరం చరిత్రను మళ్ళీ మళ్ళీ మననం చేసుకోవలసిన అవసరం నేడు మరింత పెరిగిందన్నారు. విప్లవోద్యమం పట్ల కత్తిగట్టి, విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలిస్తామని భారత పాలకులు అంతిమ యుద్ధాన్ని ప్రకటిస్తున్న యీ సందర్భంలో కామ్రేడ్ సి.పి. రచనలను విప్లవ శ్రేణులు అధ్యయనం చేయవలసిన ఆవశ్యకత ఎంతో వున్నది. ఆ క్రమంలోనే కామ్రేడ్ సిపి రచనలలో కొన్నింటిని "ఏరిన రచనలు" పేరుతో సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమొక్రసీ కేంద్ర కమిటీ యీ సిద్ధాంత గ్రంథాన్ని ఇంగ్లీష్, తెలుగు భాషలలో వెలువరించింది.

# బూటకపు ఎన్ కౌంటర్లను ఖండించండి !

## అమానుష హత్యాకాండను కేంద్రం ఆపాలి

### న్యూడెమొక్రసీ డివిజన్ కార్యదర్శి బి.సురేష్ డిమాండ్



**అనంతపురం గుంతకల్, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ప్రాంతంలో సిపిఐ మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు హిడ్మా , ఆయన భార్యను మరికొంతమంది మావోయిస్టులను వేరే ప్రాంతాలలో పోలీసులు పట్టుకొని వచ్చి చిత్రహింసలకు గురిచేసి ఎదురుకాల్పుల పేరిట బూటకపు ఎన్కౌంటర్ ను చేయడం అమానుషం ఈ హత్యాకాండను సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సెక్రెటరీ దేవ్ జీ , మరి కొంతమంది మావోయిస్టులు పోలీసుల అదుపులోనే ఉన్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది వారికి ఎటువంటి ప్రాణహానిని తలపెట్టకుండా వెంటనే ప్రభుత్వం బహిరంగ ప్రకటన చేస్తూ వారిని ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు . ఆపరేషన్ కగార్ లో భాగంగానే 2026 మార్చి చివరకు మావోయిస్టులు అనే వారిని లేకుండా చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన ప్రకారమే మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని హత్యలు చేయడం జరుగుతోందన్నారు . మోడీ ప్రభుత్వం రాజ్యాంగానికి విరుద్ధంగా మావోయిస్టులను వివిధ ప్రాంతాలలో పట్టుకొని హత్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ కంపెనీలకు సహజ సంపదలను దోచిపెట్టడానికి చేస్తున్న హత్యలు మారేడుమిల్లి లో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ మీద సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపించాలని కోరారు.మోడీ ప్రభుత్వం వెంటనే మావోయిస్టు పార్టీ నాయకులతో శాంతి చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు.

# రూ. 16 కోట్లతో పార్క్ ఏర్పాటుకు ప్రణాళిక

### ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫోకస్

### ఏపీఐఐసీ అధికారులతో ఎమ్మెల్యే దగ్గుపాటి సమీక్ష

### చిన్న తరహా పరిశ్రమల వారికి అన్ని సౌకర్యాలు ఉండాలి

### ఎక్కువ మందికి ఉపాధినిచ్చే విధంగా దృష్టి సారించాలన్న ఎమ్మెల్యే



**అనంతపురం (అర్ %a%జ), నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** ఇటీవల అనంతపురం నగరంలో శంకుస్థాపన జరిగిన ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ లో నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఫోకస్ చేశారు. నగరంలోని సిరికల్చర్ కార్యాలయ ఆవరణంలో ఈనెల ఫ్లాంటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. మొత్తం 4ఎకరాల విస్తీర్ణంలో 16 కోట్లతో ఇక్కడ పార్క్ ఏర్పాటు చేసేలా ప్రణాళికలు చేశారు. ఈనేపథ్యంలో ఇక్కడ భవనాల నిర్మాణాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఆర్.అండ్.బి అతిథి గృహంలో ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అక్కడ ఎలాంటి భవనాలు నిర్మిస్తున్నారన్న దానిపై ఆరా తీశారు. చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి అన్ని సౌకర్యాలు ఉండాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. అలాగే ఉన్న స్థలాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలు చేపట్టాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చేలా చూడాలన్నారు. దీంతో పాటు పలు అంశాలపై అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనలు చేశారు. ఈ సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నాగ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ దేవకాంతమ్మ, అధికారులు విశ్వ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఘన స్వాగతం

**జాతీయ రహదారుల అభివృద్ధిపై కీలక సమీక్ష**

**రహదారుల పురోగతిపై సమగ్ర సమీక్ష చేసిన నితిన్ గడ్కరీ**

**గడ్కరీ పర్యటన జిల్లాలో మౌలిక సదుపాయాలకు ఊతం**

**జిల్లా కనెక్టివిటీ పెంపుకు కేంద్రం కట్టుబాటు : నితిన్ గడ్కరీ భరోసా**





**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, నవంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** పుట్టపర్తి శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర రోడ్లు, రవాణా %a% జాతీయ హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గురువారం పుట్టపర్తికి విచ్చేశారు. ఆయన రాక సందర్భంగా పుట్టపర్తి ఎయిర్పోర్టులో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవిత, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఎమ్మెస్ రాజు, బీజేపీ నేత విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రశాంతి నిలయానికి చేరుకొని సాయికుల్వంత హాల్లో శ్రీ సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంలో రాష్ట్ర మంత్రులు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో కలిసి పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాస గెస్ట్ హౌస్లో, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సత్యసాయి జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి పనులపై కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేష్, సవిత, ఎన్ఎచ్ఏఐ ఉన్నతాధికారులు, ఆర్అండ్బీ అధికారులు పాల్గొన్నారు. ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి పనుల పురోగతి, ప్రతిపాదిత ప్రాజెక్టులు, జిల్లాలో కొత్తగా గుర్తించిన కనెక్టివిటీ అవసరాలు, రహదారి విస్తరణ, భద్రతా చర్యల బలోపేతం, భవిష్యత్ రహదారి అభివృద్ధి ప్రణాళికలపై అధికారులు నితిన్ గడ్కరీకి పూర్తి వివరాలు అందించారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ సత్యసాయి జిల్లాలో రోడ్ల నాణ్యత, కనెక్టివిటీ, హైవే సదుపాయాల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన అన్ని జాతీయ రహదారి ప్రాజెక్టులకు అవసరమైన మద్దతు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

### అధికారులకు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)** పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సంబంధిత అధికారులు, ముఖ్యంగా సీసీఐ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలోని మంజిత్ కాటన్ జిన్నింగ్ %a% ప్రెసింగ్ యూనిట్లో సీసీఐ ద్వారా కొనసాగుతున్న పత్తి కొనుగోలు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో పాటు పత్తి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రైతులు ఉంచిన సమస్యలపై స్పందించిన కలెక్టర్, పత్తిని పూర్తిగా ఆరబెట్టుకుని తీసుకురావాలని, పత్తిలో చెత్త లేకుండా శుభ్రంగా సిద్ధం చేయాలని సూచించారు. స్లాట్ బుకింగ్ వ్యవస్థలో సచివాలయ సిబ్బంది రైతులకు పూర్తి సహకారం అందించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.పత్తి తీసుకొచ్చిన రైతులను వెనక్కు పంపకుండా, వారికి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట మార్కెటింగ్ ఏడి నారాయణమూర్తి, గూడూరు తహసీల్దార్ వెంకటేష్ నాయక్, సీసీఐ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ఓ అద్భుతం

### శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కితాబు -పసికందుల ఆకలి తీర్చడం దైవకార్యంతో సమానం

### ఇక్కడ పని చేయడాన్ని ఉద్యోగులు అదృష్టంగా భావించాలి




**అనంతపురం వైద్యం, నవంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** అనంత మిల్క్ బ్యాంక్ సేవలు ఓ అద్భుతమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కితాబునిచ్చారు. అనంతపురంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో ఏర్పాటు చేసిన అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ ను గురువారం ఆమె సందర్శించారు. ఇక్కడ అభిస్తున్న సేవలను ఆమె అడిగి తెలుసుకున్నారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ కు వచ్చిన తల్లులతో మాట్లాడారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలో మొత్తం మూడు మిల్క్ బ్యాంక్ లు(అనంతపురం, తిరుపతి, కాకినాడ)లో ఉండగా అనంతపురంలో ఆర్డీటి కిందట ఏర్పాటు చేసిన మిల్క్ బ్యాంక్ కు రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోందని తెలిసి సంతోషపడ్డారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు ఆవశ్యకతను తల్లులకు వివరించి, వారిని చైతన్యవంతులను చేసి ఎక్కువ తీవ్రత పాలు సేకరణకు కృషి చేస్తున్న ఆర్.ఎం.ఓ డాక్టర్ గుజ్జల హేమలత, సిబ్బందిని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రశంసించారు. ఇప్పటి వరకు ఎంత పాలు సేకరించారు, ఎంతమంది తల్లులు పాలు ఇచ్చారు, ఎక్కువ పాలు ఇచ్చిన తల్లులు ఎంతమంది, వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. పాలు ఇచ్చి సహకరించిన మాతృమూర్తులందరికీ ఎమ్మెల్యే శ్రావణి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా పాలు ఇస్తామని ముందుకు వచ్చే తల్లుల వద్దకే వారి స్వగ్రామాలకు వెళ్లి పాలు సేకరించి తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. మిల్క్ బ్యాంక్ లో పని చేసే అదృష్టం అందరికీ రాదని, ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు ఈ విషయాన్ని గుర్తించి మరింత బాధ్యతగా పని చేయాలని కోరారు. పని కందులకు సేవలందించడం అంటే దేవునికి సేవ చేయడమేనని, ఈ విషయాన్ని గుర్తించి మరింత సమర్థవంతంగా పనిచేయాలని సిబ్బందిని కోరారు. మదర్స్ మిల్క్ బ్యాంక్ కు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మాతా శిశువుల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వపరంగా కూడా అనంత మదర్స్ మిల్క్ బ్యాంక్ కు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ఆగ్రహం

## పేద, మధ్యతరగతి భవిష్యత్తు తో చెలగాటమా? - మాజీ ఎమ్మెల్యే డా.మొండితోక జగన్ మోహనరావు




**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు, నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీవ్రమైన అన్యాయమని మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి చందర్లపాడు గ్రామంలో నిర్వహించిన "కోటి సంతకాల ప్రజా ఉద్యమం" కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమం ప్రారం భానికి ముందు గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న ప్రైవేటీకరణ నిర్ణయం పేదలు, సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర ఇబ్బందులను తెచ్చిపెడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో 17 వైద్య కళాశాలలను స్థాపించడం రాష్ట్రానికి చేసిన విశేష సేవ అని, అదే కారణంతో వాటిని ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు.ప్రైవేటీకరణ వల్ల వైద్య విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్ష పండుగా మారుతుందని డా. జగన్మోహనరావు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయాన్ని పునర్విచారణ చేసి, ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునగచర్లలో సత్యసాయి శతజయంతి సేవా శిబిరం

## ఉచిత పశువైద్య సేవలకు భారీ స్పందన





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** మునగచర్ల భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి శతమానోత్సవాల సందర్భంగా నందిగామ మండలం మునగచర్ల గ్రామంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. సత్యసాయి సేవా స్ఫూర్తితో సేవా కమిటీ నందిగామ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వయంగా సందర్శించి సేవల అమలును పరిశీలించారు. పశుపోషక కుటుంబాల ఆర్థికాభి వృద్ధికి పశుసంపద ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడారు. "సత్యసాయి బాబా సేవాతత్వం సమాజన్నీ ఉత్తేజ పరచుట కు మార్గదర్శకం. ఆయన శత జయంతి సందర్భాన్ని పురస్క రించుకుని జరుగుతున్న ఈ శిబిరం నిజమైన సేవా కార్యక్రమం," అని తెలిపారు.చిన్న%-%పెద్ద పశువులకు ఉచిత వైద్య పరీక్షలు, టీకాలు, పోషకాహార సూచనలు, పశుసం రక్షణపై అవగాహన కార్యక్ర మాలు నిర్వహించగా, వైద్య సిబ్బందిని ఎమ్మెల్యే సౌమ్య శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సేవా కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహారావు, నందిగామ మార్కెట్ యార్డు చైర్మన్ పిట్టల శ్రీదేవి, వైస్ చైర్మన్ అమ్మినేని జ్వాలాప్రసాద్, కూటమి నేతలు, పశువైద్య అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మునగచర్ల గ్రామంలో జరిగిన ఈ సేవా శిబిరం సత్యసాయి బాబా సేవామార్గాన్ని స్మరింపజేస్తూ, గ్రామీణులకు ఉపయోగకరంగా నిలిచింది.

# జగ్గయ్యపేట 29వ వార్డులో రోడ్డు పనులపై ఎమ్మెల్యే తాతయ్య సమీక్ష




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్ 20: (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని 29వ వార్డులో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి గురువారం పరిశీలించారు. రోడ్డు పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని, ప్రమాణాల ప్రకారమే పనులు చేయాలని అధికారులు కు ఎమ్మెల్యే ఆదేశించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయనుడ్రైనేజీ లోపాలు, తాగునీటి సరఫరా అంతరాయం, వీధి దీపాల లేమి, ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవ డం తదితర అంశాలు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బం దులని గుర్తించారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేసి శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అన్ని సమస్యలపై యుద్ధ ప్రాతి పదికన చర్యలు తీసుకుని, శాశ్వత పరిష్కారాలను అందిం చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు ఎమ్మెల్యే వెల్లడిం చారు. వార్డులోని పలు డ్రైన్లు, చెత్త నిల్వ ప్రాంతాలను కూడా ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో 29వ వార్డు కౌన్సిలర్ కంచేటి గీతా రాణి, ఎర్రి నరసింహారావు, కొల్లి మార్షల్ స్టాలిన్, కరణం నరసింహారావు, మల్లెల కొండయ్య, పునుగుపాటి పుల్లారావు, కొత్తపల్లి కోటేశ్వరరావు, నెల్లూరి శ్రీనివాసరావు, నెల్లూరి వెంకటేశ్వరరావు, యడ్లపల్లి రాంబాబు, పితాని శ్రీనాథ్, బండి నరసింహారావు, కాసరగడ్డ నరేష్, కాటగాని నరసింహారావు, గాలం శ్రీను, గింజుపల్లి రాము, గుంజ లక్ష్మణ్ మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో

# విభాగాల వారీ సమీక్ష సమావేశం

## పేషెంట్ సేవలు, ఈ-హాస్పిటల్ అమలు, ఎన్టీఆర్ వైద్య సేవలపై కీలక ఆదేశాలు జారీ చేసిన సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)** కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధనవంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం అన్ని విభాగాల హెచ్వోడీలతో సమీక్ష సమావేశం జరిగింది. ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ %ఁ% సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విభాగాల పనితీరు, పేషెంట్ సేవలు, ఐవీఆర్ఎస్, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ, ఈ-హాస్పిటల్ వ్యవస్థ అమలు వంటి అంశాలపై వివరంగా సమీక్షించారు. ఎన్టీఆర్ వైద్య సేవ %-% లక్ష్య సాధనపై దృష్టినెలనెలా పెరుగుతున్న కేసులను దృష్టిలో ఉంచుకొని, వైద్యులు మరింత సమర్థవంతంగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలని డా. వెంకటేశ్వర్లు సూచించారు.ఈ-హాస్పిటల్ అమలు తప్పనిసరిఆసుపత్రిలో ఈ-హాస్పిటల్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమలు చేయాలని హెచ్వోడీలకు ఆదేశించారు. ఒపి, ఐపి, డిశ్చార్జ్, ఫార్మసీ వంటి విభాగాల్లో డేటా ఎంట్రీ ప్రక్రియను కచ్చితంగా పర్యవేక్షించాలని సూచించారు. పేషెంట్ల ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు ఈహెచ్ఆర్ ను తప్పనిసరిగా అమలు చేయాలని పేర్కొన్నారు.

**పేషెంట్ సేవలపై కఠిన ఆదేశాలు**

వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి పేషెంట్లకు అందుబాటులో ఉండాలని, క్యాజువల్టీకి వచ్చే రోగులకు వెంటనే సేవలు అందించి సంబంధిత విభాగాలకు షిఫ్ట్ చేయాలన్నారు. ఆసుపత్రిలో సర్ప్రైజ్ విజిట్లు నిర్వహిస్తానని, సమయపాలన లంఘనపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.


ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ సర్ప్రైజ్ విజిట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు లేని విషయంపై సంబంధితులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**శానిటేషన్, సెక్యూరిటీ, అటెండెన్స్‌పై హెచ్చరికలు**

ఆసుపత్రి సెక్యూరిటీ సేవలను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాలు పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ సిబ్బందికి కఠిన ఆదేశాలు జారీ చేశారు.ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా అటెండెన్స్ తప్పనిసరి అని, నమోదు చేయని వారిని గైర్హాజరుగా పరిగణిస్తామని హెచ్చరించారు.సమావేశంలో పాల్గొన్నవారుఈ సమావేశానికి డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. నాగేశ్వరరావు, డా. లక్ష్మీబాయి, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా. పద్మజ, డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా. పద్మజ, ఆర్ఎంవో డా. వెంకటరమణ, హెచ్వోడీలు డా. శ్రీనివాసులు, డా. రామ్ శివనాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, ఆసుపత్రి ఏడి మలేశ్వరమ్మ తదితరులు హాజరయ్యారు.

# గ్రంథాలయాలు జ్ఞాన చైతన్య కేంద్రాలు కావాలి : విప్ తంగిరాల సౌమ్య

## నందిగామలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ టౌన్ నందిగామ స్థానిక గ్రంథాలయం ప్రాంగణం లో గురువారం నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ "పుస్తకాలు మనసుకు దివిటీలు. గ్రామాలు, పట్టణాలన్నింటిలో గ్రంథాలయాలు జ్ఞాన చైతన్య కేంద్రాలుగా నిలవాలి" అని పేర్కొన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందనీ, నందిగామ గ్రంథాలయాన్ని మరింత మెరుగుపరిచే చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు. చిన్నారుల్లో పుస్తక పఠనాభిరుచిని పెంపొందించేం దుకు గ్రంథాలయ శాఖ నిర్వ హించిన వివిధ పోటీల్లోవిజయం సాధించిన విద్యార్థులకు ఆమె స్వయంగా బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు.గ్రంథాలయ వారోత్సవాలు యువతలో జ్ఞానాభివృద్ధికి దోహదపడతాయని ఎమ్మెల్యే అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో పుస్తక సంస్కృతిని ప్రోత్సహించేలా అధికారులు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బండారు హనుమంతరావు, మాజీ గ్రంథాలయ డైరెక్టర్ రాటకొండ కోటేశ్వరరావు, కూటమి నేతలు, గ్రంథాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.మొత్తంగా, నందిగామలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జ్ఞానోత్సవ వాతావరణాన్ని నెలకొల్పాయి.

# ఎన్టీఆర్ జిల్లాలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు

## - కళా వారసత్వ పరిరక్షణకు కలెక్టర్ లక్ష్మీశ పిలుపు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్):**ఎన్టీఆర్ జిల్లాలో నవంబర్ 22,23 తేదీల్లో జరగనున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు ఆధునిక జీవనశైలిలో మసకబారుతున్న కళలను పునరుజ్జీవింపజేయడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు.విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలోజరగనున్న ఈ ఉత్సవాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ కలిసి కొహాన్స్ సంస్థ సహకారంతో నిర్వహించనున్నాయి.మీడియా సమావేశంలో మాట్లాడుతూ కలెక్టర్ లక్ష్మీశకవులు, రచయితలు, కళాకారులు, కార్టూనిస్టులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాలు చేస్తున్నామని,కథలు, కవితలు, కార్టూన్ల విభాగాల్లో నిర్వహించిన పోటీలకు 500కుపైగా ఎంట్రీలు వచ్చినాయని, ఉత్తమ రచయిలకు నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల వలన యువతకు సానుకూల దిశానిర్దేశం లభిస్తుందని, స్వర్ణాంధ్ర - వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఇవి ముందడు గులని అన్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ సాహితీవేత్తల ప్రసంగాలు సాహితీ సేవామూర్తులకు సత్కారాలు కథ, కవిత, కార్టూన్ల పోటీ విజేతలకు బహుమతులుమొదలైన కార్యక్రమాలు ఉంటాయి.జిల్లాలో ప్రతి ఒక్కరూ ఈ వేడుకల్లో భాగస్వాములై ఉత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.సమావేశంలో మల్లెతీగ మాసపత్రిక ఎడిటర్ కలిమిశ్రీ, సీనియర్ జర్నలిస్ట్ యేమినేని వెంకటరమణ, సాహితీవేత్త గోళ్ల నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్షిత బ్లాకుల్లో ప్రగతి పతాకాలు ఎగురుతున్న ఎన్‌టీఆర్ జిల్లా

# నీతి ఆయోగ్ నుంచి రెండు ప్రశంసా పత్రాలు




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్‌టీఆర్ జిల్లాలోని ఆకాంక్షిత బ్లాకులు ఇబ్రహీంపట్నం మరియు పెనుగంచిప్రోలువివిధ అభివృద్ధి సూచికల్లో విశేష ప్రగతిని సాధిస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ తెలిపారు. వ్యవసాయ, అనుబంధ రంగాలు, ఆరోగ్యం మరియు పోషణ విభాగాల్లో మెరుగైన ఫలితాల ఆధారంగా నీతి ఆయోగ్ తాజాగా రెండు ప్రశంసా పత్రాలను జిల్లాకు అందజేసింది. కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు మార్గనిర్దేశంలో ఈ రెండు బ్లాకులు మొత్తం 40 సూచికల్లో గణనీయమైన పురోగతిని నమోదు చేశాయని కలెక్టర్ తెలిపారు. నీతి ఫర్ స్టేట్స్ యూజ్ కేస్ ఛాలెంజ్‌లో ఈ బ్లాకులు తన విశిష్టతను చాటుకున్నాయి. పెనుగంచిప్రోలు మండలంలో ప్రసవ పూర్వ సంరక్షణ సేవలను మెరుగుపరచడం, ఇబ్రహీంపట్నం మండలంలో నేల ఆరోగ్య సంరక్షణలో అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించడం ద్వారా ప్రశంసా పత్రాలు లభించాయి.40 అభివృద్ధి సూచికల్లో కొన్ని ఇప్పటికే 100% లక్ష్యాలను చేరుకున్నాయని, మిగిలిన వాటిలోనూ కొత్త వ్యూహాలతో ముందడుగు వేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయ%-% అనుబంధ సేవలు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి వంటి అయిదు ముఖ్య ఇతివృత్తాలపై జిల్లా నిరంతరం ప్రగతి సాధిస్తోందని వివరించారు.

# బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాయబ్రహ్మ సంఘం అధ్యక్షులు ని సన్మానం




**గుత్తి నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని నాయబ్రాహ్మణ సంఘ గుత్తి అధ్యక్షులు ని సన్మానించిన బీఎస్పీ పార్టీ నాయకులు రాయలసీమ ఇంచార్జ్ గద్దల నాగభూషణ గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ విజయ్ బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకుడు యం రామాంజనేయులు వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదవాలి అన్ని రంగాలలో ముందు ఉండాలని ఉద్యోగంలో గాని రాజకీయంలో గానీ వ్యాపారంగంలో గాని ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా అన్ని కులాలు సమానంగా ఉండాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన కులాలు అన్ని రంగాల్లో ముందుండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భోజన సమాజ్ పార్టీ రాయలసీమ ఇంచార్జ్ గద్దల నాగభూషణం నియోజకవర్గ ఇన్చార్జ్ విజయ్ సీనియర్ నాయకుడు రామాంజనేయులు గుత్తి నాయబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామకృష్ణ గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ సాలప్ప కెబి రామకృష్ణ శ్రీనివాసులు కె.బి నారాయణస్వామి నాయ బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు

## పోలి సుబ్బారెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్.




**ఓబులవారిపల్లి నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్.**
మండల కేంద్రం ఓబులవారిపల్లెలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోలీసుబ్బారెడ్డి మరణ వార్త తెలుసుకున్న రైల్వేకోడూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు ఆర్వ శ్రీధర్ మరియు ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ముక్క రూపానంద రెడ్డి సతీమణి మొక్క వరలక్ష్మి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు గురువారం ఉదయం ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు వయసు 72 సంవత్సరాలు ఇద్దరు కూతుళ్లు ఇద్దరు కుమారులు ఉన్నట్లు వారు తెలిపారు కొంతకాలంగా ఆయన అనారోగ్య బాధపడుతున్నట్లు తెలియజేశారు అలాగే మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పీ వాసుదేవ రెడ్డి పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రైతుబజార్లలో అవకతవకలు సహించం

## - పారదర్శకతకు ప్రాధాన్యం: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ రైతు బజార్ల నిర్వహణ లో పారదర్శకతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుబజార్లలో ఏవైనా అవకతవకలు గుర్తించిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా నిషేధించి, వాటికి బదులుగా జూట్ క్లాత్ సంచుల విక్రయానికి ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. గురువారం పటమట హైస్కూల్ రోడ్డులోని రైతు బజార్ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్, కూరగాయల విక్రయ స్టాళ్లు, ధరల పట్టికలు, రైతుల గుర్తింపు కార్డులను పరిశీలించారు. వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయా లను కూడా తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు బజార్లలో కూరగాయలను ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకే అమ్మాలని, ధరల బోర్డులు స్పష్టంగా కనిపిం చేలా ఏర్పాటు చేయాలని, రైతులకు కేటాయించిన స్టాళ్లలో ఇతరులు అమ్మకాలుకు దిగితే వెంటనే చర్యలు తీసుకుంటామని, ప్రతి స్టాల్పై




కేటాయింపు వివరాల బోర్డు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. అలాగే ప్లాస్టిక్ సంచుల విస్తృత వినియోగం పర్యావరణం, ప్రజలఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగిస్తోందని పేర్కొంటూ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడంపై మరింత అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఆయన వెల్లడించారు. జిల్లా మొత్తాన్ని ప్లాస్టిక్ రహిత ప్రాంతంగా మార్చడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ సంచుల వినియోగం, అమ్మకాల పై నగరంలో విస్తృత తనిఖీలు చేసి, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.
కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.రాజబాబు, ఎస్టేట్ అధికారి ఎం. రమేష్బాబు, సిటీ ప్లానర్ కె. సంజయ్, జోనల్ కమిషనర్ షమ్మి, హెల్త్ ఆఫీసర్ డా. గోపాలా నాయక్, సిఇ సత్య కుమారి, ఎసిపి మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, నవంబర్ 20: (రిపబ్లిక్ న్యూస్)**
58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా, కృష్ణా జిల్లా గ్రంథాల సంస్థ ఆధ్వర్యం లో జగ్గయ్యపేట గ్రేడ్%-%1 గ్రంథాలయంలో 14 నుండి 20 నవంబర్ 2025 వరకు నిర్వహించిన వివిధ కార్యక్రమా ల ముగింపు సభ ఘనంగా జరిగింది. సభకు ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), విశిష్ట అతిథిగా జగ్గయ్యపేట మున్సిపాలిటీ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఆత్మీయ అతిథిగా 10వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, సభాధ్యక్షులుగా లక్ష కళాశాల డాక్టర్ వడ్డేపల్లి శ్రీనివాస్రావు పాల్గొన్నారు.
ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సభలో మాట్లాడుతూ: "గ్రంథాలయాలు మానవాళి జ్ఞానోద్ధరణకు ఆధారస్తంభాలు. పిల్లలు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా చిన్నప్పటి నుంచే గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలి. ఇది విజ్ఞానాన్ని పెంచి, వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుంది."
మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర చిన్న వయసులోనే మొబైల్ ఫోన్ దూరంగా ఉండి గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం వల్ల పిల్లల తెలివి తేటలు, ఆలోచనా శక్తి పెరుగు తుందని సూచించారు.
కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించి, అవి సమాజ అభివృద్ధికి ఎంతగానో ఉపయో గపడతాయని అన్నారు. సభలో గ్రంథాలయ అధికారి షేక్ మస్తాన్ వలి ను గ్రంథాలయ అభివృద్ధి కోసం చేసిన కృషికి అభినందించారు. అధికారులు,



గ్రంథాలయాల పురోగతికి అవసరమైన సెస్ వసూళ్లను సమర్థంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత వారం రోజులుగా వివిధ పాఠశాలల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు.

## మద్దూరులో అఖిలభారత సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన జెండాను ఆవిష్కరించిన సొసైటీ చైర్మన్ వాడాల కే.జనార్ధన్ రెడ్డి



**పాములపాడు నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, మద్దూరు రైతు సేవా సహకార సంఘం నందు సీఈఓ ఎస్.ముర్తుజావలి ఆధ్వర్యంలో సహకార వారోత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన జెండాను సొసైటీ చైర్మన్-వాడాల కే.జనార్ధన్ రెడ్డి, డైరెక్టర్లు, సభ్యులు, నాయకులు, రైతులతో కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ మద్దూరు సొసైటీ చైర్మన్-కే.జనార్ధన్ రెడ్డి, సీఈవో-ఎస్.ముర్తుజావలి లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నవంబర్ 14 నుంచి నవంబర్ 20 వరకు వారోత్సవాలు జరుగుతాయని అందులో భాగంగా ఈరోజు మద్దూరు సొసైటీ నందు ఘనంగా సహకార వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. రైతుల అభివృద్ధికి సహకార సంఘాలు కృషి చేస్తున్నాయని, రైతులు అందరూ వారికి కావలసిన ఎరువులు, పంట రుణాలు మరియు దీర్ఘకాలిక రుణాలు రైతులకు అందిస్తూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలియజేశారు, నీటి సంఘ అధ్యక్షులు జి.తిమ్మారెడ్డి మాట్లాడుతూ రైతులు సొసైటీ అందిస్తున్న సేవలను వినియోగించుకొని, తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లు వీర కృష్ణుడు, బసిరెడ్డి, అరుణమ్మ, మద్దూర్ సొసైటీ సీఈవో- ఎస్.ముర్తుజావలి, సొసైటీ సిబ్బంది జి.కిరణ్, ఎస్.మునిమ్, రేగడగూడూరు సొసైటీ సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

# గ్రామాలలో మెరుగైన వైద్య ప్రమాణాలు అందించడమే కూటమి లక్ష్యం.- ప్రభుత్వ విప్.





**ఓబులవారిపల్లి నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్.**
కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పేద ప్రజలకు గ్రామాలలో మెరుగైన వైద్య ప్రమాణాలు పెంచడమే లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ అన్నారు గురువారం ఓబులవారిపల్లి మండలం గాజుల పంచాయితీ లోని ఎస్టీ కాలనీలో జరిగిన సమగ్ర వైద్య శిబిరం జీరో పావర్టీ ఇనీషియేటివ్ లో భాగంగా నిర్వహించిన కార్యక్రమం ఆయన అన్నారుముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పి4 ఇనిషియేటివ్ తో గాదెల ఎస్టీ కాలనీలో వైద్య శిబిర నిర్వహణ జరిగిందన్నారుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీరో పావర్టీ ఇనీషియేటివ్ మరియు కేంద్ర ప్రభుత్వం సహకారంతో రైల్వే కోడూరు అభివృద్ధి నిమిత్తం ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఒబులవారిపల్లి మండలంలోని గాదెల ఎస్టీ కాలనీని దత్తత తీసుకుని అభివృద్ధి చర్యలను ప్రారంభించింది. గ్రామంలోని పేద కుటుంబాలకు మెరుగైన జీవన ప్రమాణాలు, ప్రాథమిక సేవలు అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం అమలులోకి తెచ్చామన్నారుతెచ్చామన్నారుఈ కార్యక్రమంలో శిబిరానికి ముఖ్య అతిథిలుగా రైల్వే కోడూరు నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరై గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం వంటి అంశాలపై ప్రభుత్వం పెట్టుకున్న కట్టుబాటును ఆయన సందేశం మరింత బలపరిచిందన్నారు
గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు, అవసరాలు, రోజువారీ జీవన పరిస్థితులను ఆరవ శ్రీధర్ అడిగి తెలుసుకున్నారు. శిబిరంలో గ్రామస్తులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు, మరియు అవసరమైన వైద్య సూచనలు నిపుణులైన డాక్టర్లచే అందించబడాయి. అదనంగా నివారణాత్మక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సరైన మార్గదర్శకాలు తెలియజేశారుగ్రామంలోని అవసరాలు, సమస్యలను సమగ్రంగా అంచనా వేసేందుకు ఇది ఒక ముఖ్యమైన వేదికగా నిలిచిందని ఈ కార్యక్రమం లో డాక్టర్లు మరియు %చీణాూ% కూటమి నాయుకులు పాల్కొన్నారు.

## మాజీ కౌన్సిలర్ ను పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి పట్టణం 17వ వార్డుకు చెందినవార్డ్ ఇంచార్జ్ మహబూబ్ బాషా భార్య మాజీ కౌన్సిలర్ షేక్ పర్వీన్ ఇటీవల మోకాలు సర్జరీ చేయించుకుని చికిత్స అనంతరం ఇంటిపట్టున ఉంటున్న విషయాన్ని తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గుత్తి పట్టణం 17వ వార్డు నందు షేక్ పర్వీన్ ఇంటికి వెళ్లి ఆమెను పరామర్శించారు.. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ షేక్ పర్వీన్ గత్వరగా కోలుకొని ప్రత్యక్ష రాజకీయాల్లో తిరగాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో గుత్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్,17వ వార్డు ఇంచార్జ్ మహబూబ్ బాషా, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చికెన్ శీనా యాదవ్ తదితరులు పాల్గొన్నారు



# ముగిసిన 72 వ సహకార వారోత్సవాలు.

## సహకార వ్యవస్థలో సరికొత్త ఆవిష్కరణలు రావాలి.



**నంద్యాల బ్యూరో, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** 72వ సహకార వారోత్సవాలు ఘనంగా ముగిసాయి. నవంబర్ 14వ తేదీ నుండి 20 తేది వరకు నిర్వహించిన వారోత్సవాల్లో భాగంగా గురువారం మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా అధికారి సారథ్యంలో ప్లాంట్ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం ఇన్నోవేషన్ ఇన్ కోపరేటివ్ గ్లోబల్ బిజినెస్ మోడల్స్ ఫర్ గ్లోబల్ కాంపిటీటివ్నెస్ అనే అంశం మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సహకార వ్యవస్థలో సరికొత్త ఆవిష్కరణలో అంశంపై చర్చించారు నానో టెక్నాలజీని ఎలా వాడాలి అనే అంశం మీద పలువురు తమ అభిప్రాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డిఎం, జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్

**ఓబులవారిపల్లి నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్.**
రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం బాధిత కుటుంబాలకు వారి స్వగృహం నందు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద్ రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఉమ్మడిగా పంపిణీ చేశారు రైల్వే కోడూరు మండలం అనంత రాజంపేట గ్రామానికి చెందిన గౌనతల రామకృష్ణయ్య కు రెండు లక్షల 9734 రూపాయల చెక్కును వారి స్వరూపం నందు అందజేశారు అలాగే అనంతరాజుపేట పంచాయతీ తంబళ్లవారిపల్లె గ్రామానికి చెందిన కుమ్మారు రాజమోహన్ రెడ్డికి 49 వేల 257 రూపాయలు చెక్కును రైల్వే కోడూరు లోని షేక్ షాన్ భాష కు 84,928 రూపాయల చెక్కును అనంత రాజంపేటకు చెందిన వీసం సుబ్రమణ రెడ్డికి 56వేల 440 చెక్కును కోడూరు పట్టణం గాంధీనగర్ ప్రాంతానికి చెందిన షేక్ ముబిన్ కు 29544 చెక్కును అదే ప్రాంతానికి చెందిన పనేపల్లి శ్రీనివాసులు కు 37,795 చెక్కును మదర్ ల్యాండ్ హై స్కూల్ ఆవరణ నందు పుల్ల సుబ్బరాయుడు కు 82,934 రూపాయలు చెక్కును, కోడూరు టౌను గిరిజన వీధి కి చెందిన పోకల




రామకృష్ణకు లక్ష పదివేల రూపాయలు చెక్కును, అదే ప్రాంతానికి చెందిన సయ్యద్ రహీం అబీకి 36వేల 560 చెక్కును మరియు నరాల జాహ్నవికి 5582 చెక్కును, రైల్వే కోడూరు మండలం ఓవనుపల్లి గ్రామానికి చెందిన ఉతుకూరు కృష్ణకి 24వేల 046 రూపాయలు చెక్కును, ఓబనపల్లి పంచాయతీ సింగిరివారిపల్లి గ్రామానికి చెందిన దాసరి నాగశౌర్య కి 23, నాలుగు వందల రూపాయలు చెక్కును, కోడూరు మండలం వివిఆర్ కండ్రిక గ్రామానికి చెందిన కొండూరు తులసి అమ్మకు పదివేల రూపాయలు చెక్కును అదే గ్రామానికి చెందిన దశరాజు సుబ్బలక్ష్మి 84 వేల రూపాయల 569 రూపాయలు చెక్కును వారు అందజేశారు, ఎమ్మెల్యే ఆరో శ్రీధర్ మాట్లాడుతూ కష్ట సమయాల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయం ఎంతో మేలు చేస్తుందని ప్రతి బాధితుడికి ఈ సహాయం చేరేలా కృషి చేస్తామని ఆయన అన్నారు, ముక్క వరలక్ష్మి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అనేది కష్టకాలంలో ప్రజలకు ధైర్యం ఇచ్చే గొప్ప పథకం అన్నారు సాధారణ కుటుంబాలకు ఇది నిజమైన భరోసా అని నాయకులుగా ప్రజల వద్దకు వెళ్లి ఈ సహాయాన్ని అందించడం మా బాధ్యత మాత్రమే కాదు గౌరవం కూడా ప్రభుత్వ సంక్షేమం ప్రతి ఇంటికి చేరేలా నిరంతరం శ్రద్ధ తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# పరిశ్రమల స్థాపనకు గడువులోపు అనుమతులు ఇవ్వాలి

## సంబంధిత శాఖలకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశాలు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)**
పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు ఆయా శాఖలు నిర్దేశించిన గడువు లోపు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని ఆమె నిర్వహించారు.
కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా గడువులోపు అనుమతులు జారీ చేయాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. పీఎంఈజిపి కింద మరింత మందికి లబ్ధి కలిగేలా దరఖాస్తులను బ్యాంకులకు పంపించి రుణాలు మంజూరు చేయాలని పరిశ్రమల శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధిపై ఎప్పటికప్పుడు నివేదిక ఇవ్వాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌ను ఆదేశించారు. ఇటీవలి పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులో కుదిరిన ఎంఓయూలను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ సమీక్షించారు.
పరిశ్రమల ప్రోత్సాహకాలలో భాగంగా మూడు క్లెయిమ్‌లకు రూ. 9 లక్షల 72 వేల ఆమోదం లభించిందని కలెక్టర్ వెల్లడించారు. పెట్టుబడి రాయితీ కింద రూ. 5,29,398, పవర్ కాస్ట్ రీయింబర్స్‌మెంట్ కింద రూ. 66,257, సేల్స్ ట్యాక్స్ రీయింబర్స్‌మెంట్ కింద రూ. 3,77,186 ఆమోదించబడినట్లు వివరించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం అశోక్ కుమార్, డిడి జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, నాబార్డ్ డిడిఎం సుబ్బారెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్రారావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్, జెడి అగ్రి వరలక్ష్మి, ఏడి హార్టికల్చర్ రాజా కృష్ణారెడ్డి, ఎస్సీ/ఎస్టీ ఛాంబర్ అధ్యక్షుడు రాజా మహేంద్రనాథ్, ఐలా చైర్మన్ రామకృష్ణా రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న జిల్లాలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి వేగంలో

### పెండింగ్ కేసుల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులతో జిల్లా న్యాయ సేవ సంస్థ సమీక్ష





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 20)**
డిసెంబర్ 13, 2025న కర్నూలు జిల్లాలోని అన్ని కోర్టు ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ది ఆదేశాల మేరకు, గురువారం జిల్లా న్యాయ సేవ సదన్‌లో కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి అధ్యక్షతలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్సూరెన్స్, మున్సిపల్, ఫైనాన్స్ %d% చిట్‌ఫండ్, బ్యాంకుల మేనేజర్లు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు, బిఎస్ఎన్ఎల్ అధికారులు, పంచాయతీ అధికారులతో కలిసి లోక్ అదాలత్‌కు సంబంధించిన ఏర్పాట్లు సమీక్షించారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న మోటార్ ప్రమాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు, బ్యాంకు డిఫాల్టర్ కేసులు, మున్సిపల్ ప్రాపర్టీ టాక్స్ కేసులు, బీఎస్ఎన్ఎల్‌కు సంబంధించిన కేసులను ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో సూచించారు.
ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకుని తమ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవ సంస్థ విజ్ఞప్తి చేసింది. సమీక్ష సమావేశంలో బ్యాంకు మేనేజర్లు, పంచాయతీ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, బీఎస్ఎన్ఎల్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కొర్లకుంటలోరచ్చబండ -కోటి సంతకాల సేకరణ.







**ఓబులవారిపల్లి నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్.**
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రచ్చబండ కార్యక్రమం ఓబులవారిపల్లి మండలం కొర్లగుంట గ్రామంలో గురువారం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమం రాష్ట్ర టూరిజం శాఖ మాజీ డైరెక్టర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓబులవారిపల్లె మండల అధ్యక్షులు ఒత్తులూరు సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిండి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోటి సంతకాల సేకరణ ఉద్యమం పూర్తయిన అనంతరం రాష్ట్ర గవర్నర్కు అందించడం జరుగుతుందని, గత ప్రభుత్వంలో 17 మెడికల్ కాలేజీలో మంజూరు కాగా ఐదు మెడికల్ కాలేజీలు అన్ని ప్రమాణాలతో నడుస్తుంటే వాటిని సైతం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయాలని కుట్రపూరిత కార్యక్రమానికి పూనుకున్నదని ఆయన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు గత ప్రభుత్వంలో మంజూరి నడుస్తున్న మెడికల్ కాలేజీలే తప్ప ఈ ప్రభుత్వంలో ఎలాంటి కొత్త కాలేజీలు గాని ఉన్నవాటి అభివృద్ధి గాని చేయలేదని ఆరోపించారు
గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాల ఫలాలు లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరుతుండేవని ఈ ప్రభుత్వంలో పేదల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగిన పనులు కావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు
నిరుపేద కుటుంబాలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేపించుకోలేక నానా అవస్థలు పడుతుంటే వైయస్సార్ ప్రభుత్వం ప్రైవేట్ కాలేజీలకంటే మెరుగైన ప్రమాణాల కలిగిన కాలేజీలను ప్రభుత్వమే నిర్వహించి తద్వారా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిపసించి దూరదృష్టం మెడికల్ కాలేజీలను నిర్వహించడం జరిగిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ కార్యక్రమాన్ని విరమించుకుని ప్రజలకు



మెరుగైన వైద్యం అందించుటకు వైద్య కళాశాలల ప్రమాణాలను పెంచి మంచి వైద్యులను తయారుచేసే రాష్ట్ర ప్రజలకు అందివ్వాలని సలహా ఇచ్చారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య,కో ఆప్షన్ నంబర్ మౌల,చింతకుంట గురవయ్య, గద్దం రఘురామయ్య ,గద్దం వెంకటేష్ ,మల్లెం దేశయ ,మారే సుకుమార్,మాచినేని శంకర ,సూరాల చంద్రశేఖర్,తదితర వైఎస్ఆర్పి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు

# ఓంకార క్షేత్రంలో హుండీ లెక్కింపు

## రూ 3.34 లక్షల ఆదాయం



**బండి ఆత్మకూరు, నవంబర్ 20,( రిపబ్లిక్ న్యూస్):-**
నల్లమల్ల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో ఆలయ అధికారులు హుండీ లెక్కింపు చేపట్టారు. గురువారం నంద్యాల డివిజన్ తనిఖీ అధికారి పి.హరిచంద్ర రెడ్డి పర్యవేక్షణలో ఆలయ చైర్మన్ అల్లే చెన్నారెడ్డి, ఈవో నాగప్రసాద్ ల సమక్షంలో శాశ్వత హుండీ లెక్కింపు ప్రక్రియ నిర్వహించారు. సుమారు 8 నెలల 20 రోజుల కాల పరిమితి గల శాశ్వత హుండీని భక్తుల సమక్షంలో తెరిచి అందులోని కానుకలను లెక్కించారు. అయితే హుండీ లెక్కింపు ద్వారా రూ 3.34 లక్షల 896 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ అర్చకులు యు.చక్రపాణి శర్మ, మృగ పాణి శర్మలతో పాటు భక్తులు అల్లే ఈశ్వర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# చనిపోయిన కార్మికుల పిల్లలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి






**ఎమ్మిగనూరు, నవంబర్, 20,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు నియోజకవర్గం కేంద్రంలోని చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించాలని 4రోజు దీక్షను ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖాసీం వలి మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల పిల్లలకు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వకపోతే మున్సిపల్ ను ముట్టడిస్తాం ఏఐటీయూసీ ఐఎఫ్టియు లు పేర్కొన్నారుఅనంతరం చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులు చీపురులు చేతబట్టి సోమప్ప సర్కిల్ లో చెత్తను ఊడుస్తూ నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లోకి ఆర్టీసీ బస్సు



**ఎమ్మిగనూరు, నవంబర్, 20,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరులో ఆర్టీసీ బస్సులో పరిమితికి మించి 120 మందికి పైగా ప్రయాణికులు ఎక్కారు. దీంతో డ్రైవర్, ప్రయాణికుల మధ్య వాగ్వాదం జరిగింది. రద్దీతో ప్రమాదాలు జరుగుతాయని చెప్పినా వినకపోవడంతో, డ్రైవర్ బస్సును నేరుగా పోలీస్ స్టేషన్కు తరలించారు. ఉరుకుందకు వెళు న్న బస్సులో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా డ్రైవర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావాలి**

**అధికాయలను ఆదేశించిన నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి**

**కేంద్ర ప్రభుత్వ పథకాలను సకాలంలో సద్వినియోగం చేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద మంజూరు చేసిన పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో దిశ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎంపీడీఓలు, [illegible] తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడంతో వందల కోట్లు వెనక్కి వెళ్ళిపోవడం బాధాకరమన్నారు. కేంద్రం నుంచి విడుదలైన ప్రతి రూపాయి సక్రమంగా సద్వినియోగం చేసుకొని జిల్లా ప్రజలకు మేలు చేసేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నంద్యాల జిల్లాను రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని ఏపీ శాఖలు ఏమేమి నిధులు అవసరమో అందుకు సంబంధించిన నివేదిక తయారు చేసి తమకు పంపాలని అధికారులను సూచించారు. ముఖ్యంగా విద్యాశాఖలో మరమ్మతులకు గురైన భవన నిర్మాణాల కొరకు మంజూరైన నిధులను వినియోగించుకోవాలన్నారు. తరగతి గదుల మరమ్మతులకు గురి కావడంతో వర్షాకాలం వచ్చినప్పుడు పిల్లలు పాఠశాలలకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులు దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను తరగతి గదుల నిర్మాణాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన 60 శాతం వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతులకు నష్టం లేకుండా లాభం చేకూరే విధంగా పనులు చేస్తూ రైతులను ప్రోత్సహించాలన్నారు. కొన్నివోట్ల జాతీయ రహదారులు [illegible]




ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కరించేందుకు నేషనల్ హైవే అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు.
జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయి కనెక్షన్ కార్యక్రమాన్ని పక్కాగా పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.

**రైతుల శ్రేయస్సు కోసం భూసార పరీక్ష కేంద్రాలను పెంచాలి**

జిల్లాలో రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం 10,600 సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా భూసారంధ్రత ఎంత మేరకు ఉందో అని తెలుసుకోవడానికి ఉన్న భూసార పరీక్షలు కేంద్రాలకు సంబంధించి జిల్లాలో 56 మినీ ల్యాబ్స్, 2 స్టాటిక్ ల్యాబ్స్ ఉన్నాయని కానీ జిల్లాలో కేవలం ఒక్క భూసార పరీక్ష కేంద్రం మాత్రమే వినియోగం ఉందన్నారు. అలా కాకుండా మిగతా భూసార పరీక్ష కేంద్రాలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మకు సంబంధించిన నగదును కూడా పూర్తి స్థాయిలో వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఎంపి ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి బ్రూసెల్లోసిస్ వాక్సినేషన్ ను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లాలో 5.20 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (%ఆరోగ్యం%) కోసం ఈ-కైవైసి చేయడం జరిగిందని, కానీ కేవలం 37 వేల మాత్రమే ఫిజికల్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందని పెండింగ్ ఉన్న కార్డులు త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విలేజ్ హెల్త్ క్లినిక్స్ కు సంబంధించి 230 విలేజ్ హెల్త్ క్లినిక్స్ బాడుగ భవనాల్లో ఉన్నాయని ముఖ్యంగా నందికొట్కూరు మండలం, కడుమూరు గ్రామంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ సరిగ్గా లేకపోవడం వల్ల ఎంపి ల్యాండ్స్ క్రింద ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. యూపీహెచ్సిలు కొత్తగా గ్రామీణ ప్రాంతానికి 8, అర్బన్ ప్రాంతానికి 3 మంజూరు చేయడం జరిగిందని అందుకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (%ఫీబీవై%) అనేది ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాల నుండి రైతులకు ఆర్థిక సహాయం జరుగుతోందన్నారు. జిల్లాలో దిగుబడి ఆధారిత 10 పంటలు, వాతావరణ ఆధారిత 4 పంటలు వేయడం జరుగుతోందన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్ లో పంట బీమా పంచించే పంటలకు తప్పనిసరిగా పంట బీమా కల్పించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కువ శాతం కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు మరింత లబ్ధి పొందే అవకాశం ఉంటుందన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 57,392 పాడిపశువులు రైతుల వద్ద ఉన్నాయని, వాటిని పెంచడానికి పశువులు లేని వారికి పశు వులు ఇచ్చి ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. జలకనూరు రిజర్వాయర్ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా విద్యుత్ కనెక్షన్లు ద్వారా నీటిని తీసుకుంటున్నారని అలాంటి కనెక్షన్లు ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. కుందూ నది పాతవంతెన పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు బీటీ రోడ్డు, ఇరువైపులా రైలింగ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా కొత్త వంతెన నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు చేపట్టడం జరిగిందని అందుకు సంబంధించిన నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు.ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ 340కి కు సంబంధించిన పనులు నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా అండర్ పాత్ నిర్మాణాలు చాలా దూరంగా వేయడం ద్వారా గ్రామస్తులు రోడ్డు దాటడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జల్ మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ (%జీవీపీ%) జిల్లాను పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలని, శ్రీశైలానికి వెళ్లడానికి సింగిల్ రోడ్డు మార్గం ఉండడం వల్ల అక్కడికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుందని, అలా కాకుండా జల్ మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ (%జీవీపీ%) ద్వారా సంగమేశ్వరం నుండి శ్రీశైలం వరకు బోటు మార్గం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకపరంగా చాలా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని దిశ కమిటీ చైర్మన్/నంద్యాల పార్లమెంటు సభ్యులకు, జిల్లా కలెక్టర్ కు వివరించారు.

# అంగన్వాడి కేంద్రంలో ఫుడ్ పాయిజన్

## 8 మంది చిన్నారులకు అస్వస్థత

### సిబ్బంది ఇష్టారాజ్యం వ్యవహరిస్తున్న- కొరవడిన అధికారుల పర్యవేక్షణ

**అంగన్వాడి సెంటర్ కు చేరుకొని వివరాలు సేకరిస్తున్న జిల్లా, నియోజవర్గ, మండల అధికారులు**

**ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చిన్నారులు-నిలకడగా చిన్నారుల ఆరోగ్యం**

**పాములపాడు నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్:-** అపరిశుభ్ర వాతావరణంలో ఆహారం తిన్న 8 మంది చిన్నారులకు తీవ్రస్వస్థకు గురైన ఘటన మండలంలోని, మిట్టకందాల గ్రామంలో బుధవారం కలకలం రేపింది. రోజువారి వలె గ్రామంలోని, అంగన్వాడీ కేంద్రం-3 లో మధ్యాహ్నం భోజనం కింద చిన్నారులకు ఆకుకూర పప్పు, అన్నం, కోడిగుడ్డు పెట్టారు. కొద్దిసేపటి తర్వాత ఇంటికి వెళ్లిన చిన్నారులకు వాంతులు, విరేచనాలుతో తీవ్ర అస్వస్థకు గురయ్యారు. అస్వస్థకు గురైన చిన్నారులు రితిక, రిసి, నిక్షిత్ కుమార్, వసుంధర, చైతన్యకుమార్, అలేఖ్య, సంధ్య, చార్లెస్ రాజు, ఉన్నారు. అస్వస్థతకు గురైన చిన్నారులను తల్లిదండ్రులు ఆశ వర్కర్ సహాయంతో ఆ గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రం దగ్గరికి తీసుకెళ్లి అక్కడ నుండి పాములపాడు పిహెచ్సికి తరలించారు. చిన్నారులకు తీవ్ర అస్వస్థతగా ఉండడంతో అక్కడి నుండి ఆత్మకూరులోని వామిక పిల్లల ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఒకరి పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో నందికొట్కూరులో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్



లో చికిత్స తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. చిన్నారులకు అందించిన ఆహారంలో ఫుడ్ పాయిజన్ అయిన ఘటనపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంగన్వాడీ కేంద్రంలో అందజేసిన ఆహారం ఎలా కలుషితమైందని దానిపై చిన్నారుల తల్లిదండ్రులు సిబ్బందిని ప్రశ్నిస్తున్నారు. మా పిల్లల ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యానికి అయినటువంటి డబ్బులు ఎవరు భరిస్తారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ లు- ఖాశీం వలి, వెంకటరాముడు లు మిట్టకందాల గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని చేరుకొని ఆహారం, గుడ్లు, పాల ప్యాకెట్లను సేకరించి, వాటి నమూనాలను ల్యాబ్ కు పంపించి తదుపరి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండల అధికారులు తహసిల్దార్- జి.సుభద్రమ్మ ఎంపీడీవో-ఎన్.చంద్రశేఖర్, ఎస్సై- కె.సురేష్ బాబు, నందికొట్కూరు సిడిపిఓ- మంగవల్లి, పాములపాడు మెడికల్ ఆఫీసర్ ఇ.వి.నాగలక్ష్మి దేవి, నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల.నాగరాజు, హెల్త్ సూపర్వైజర్లు మల్లికార్జున, మద్దయ్య, తదితరులు చేరుకొని అంగన్వాడి వర్కర్ అరుణమ్మ నుండి వివరాలను సేకరించారు. చిన్నారుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు.



## మిట్ట కందల అంగన్వాడి చిన్నారులపై శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కలెక్టర్ విచారణ.

**నంద్యాల బ్యూరో,నవంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్ట కందాల గ్రామంలో బుధవారం అంగన్వాడి చిన్నారులసంఘటనపై గురువారం రాత్రి 9 గంటల సమయంలో డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి విచారణ చేపట్టారు ముందు అంగన్వాడి సెంటర్ ను బాత్రూం పరిశీలించారు అనంతరం పిల్లల తల్లిదండ్రుల తో విచారణ చేశారు ఎప్పుడైనా ఇలా జరిగిందని ఆరా తీశారు అంగన్వాడి సెంటర్ లోని స్టాకు గుడ్లను పరిశీలించారు పిల్లల బరువుపై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నాగజ్యోతి పిడి లీలావతి తాసిల్దార్ సుభద్రమ్మ ఎంపీడీవో చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## మిట్ట కందాల అంగన్వాడీ కేంద్ర చిన్నారుల ఆరోగ్యం పూర్తిగా స్థిరం



**నంద్యాల బ్యూరో, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లాలోని మిట్ట కందాల గ్రామం మూడవ అంగన్వాడి కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థతకు గురి కావడంతో వైద్య చికిత్సలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం స్థిరంగా ఉండడంతో వారందరినీ కూడా హాస్పిటల్ నుండి తమ ఇళ్లకు పంపడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి కేంద్రానికి సరఫరా చేసే ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపించామని, సంబంధిత రిపోర్టులు అందవలసి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.

# వీరనారీ ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

**నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి.**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**ప్రతి విద్యార్థిని వీరనారి ఝాన్సీ లక్ష్మి బాయ్ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి పిలుపు నిచ్చారు.ఆంధ్ర విద్యార్థి సంఘం (%ూాఆూ%) ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో శ్రీ రాజరాజేశ్వరి స్కూల్లో వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి నిర్వహించారు.ముఖ్య అతిథిగాపాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఇంటి నుండి దేశం వరకు అభివృద్ధి చెందాలన్నా క్రమశిక్షణతో ఉండాలని, అది ఒక మహిళ వలన సాధ్యం అవుతుందని, వీరనారి పరాక్రవంతురాలైన ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని



జరుపుకోవడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల రాజరాజేశ్వరి స్కూల్ కరెస్పాండంట్ రామేశ్వరరావు, ఆంధ్ర విద్యార్థి సంఘం స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తురకా ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమ్మరి నాగరాజు, అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధాకర్, అపుస్మా జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, అనురాధ,



%AVS% పాణ్యం నియోజకవర్గం కన్వీనర్ నాగ శంకర్, నగర కార్యదర్శి సుమంత్, నంద్యాల నియోజకవర్గం కన్వీనర్ హేమంత్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. దేశ భక్తి ఉట్టి పడేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థినులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి బహుమతులు అందించారు.

# అంజద్ భాష సిద్ధికి సేవలు ప్రశంసనీయం

**-జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.**

**నంద్యాల బ్యూరో, నవంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లాలో ఇమాముల సంఘం అధ్యక్షులుగా మైనార్టీ ప్రజల కోసం విశేష సేవలు అందిస్తున్న అంజద్ భాష సిద్ధికి సేవలు ప్రశంసనీయంఅని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ పేర్కొన్నారు.నంద్యాల సాయిబాబా నగర్ కుబ్రా మసీదులో నంద్యాల జిల్లా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అత్యున్నత డాక్టర్ అబ్దుల్ హక్కు అవార్డు పొందిన ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాషా కు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా కార్యదర్శిఎన్ ఎం డి ఫిరోజ్ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మనియర్ ఖలీల్ ఇమాముల సంఘం నాయకులు మౌలానా మహబూబ్ బాషా ముఫ్తీ రఫీ సాహెబ్ హాఫిజ్ అబ్దుల్



హది అబ్దుల్ సలాం అబ్దుల్ రౌఫ్ఖాజా మియా మౌలానా ఇబ్రహీం మౌలానా ఇమ్రాన్ మౌలానా ఫిదా హుస్సేన్ హాఫిజ్ అబ్దుల్ రెహమాన్హాఫిజ్ మన్సూర్ హాఫిజ్ రజాక్ నీటి సంఘం చైర్మన్ ఇలియాస్ సాహెబ్ ఉర్దూ కళాశాల ప్రిన్సిపల్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత డాక్టర్ అబ్దుల్ హక్ అవార్డు పొందిన అంజద్ భాషా సిద్ధికి మైనారిటీల సంక్షేమం కోసం అందిస్తున్న సేవలను కొనియాడారు అదేవిధంగా 38 సంవత్సరాలుగా ఖలీల్ సిద్ధికి హై స్కూల్ నందు ఉర్దూ టీచర్గా విధులు నిర్వహిస్తూ ఉర్దూ భాషలో 100% ఫలితాలు సాధించడం జరిగిందన్నారు అదేవిధంగా జిల్లాలో మైనార్టీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తూ ఇమాముల సంఘానికి పేరు తీసుకురావడం జరిగిందన్నారు.ఇలాంటి అవార్డులు ఆయన మరెన్నో సాధించాలని కోరారు అవార్డు గ్రహీత అంజాద్ భాషా మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత ఉపాధ్యాయ అవార్డు అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు అవార్డు ద్వారా తనపై ఇంకా బాధ్యత పెరిగిందని అన్నారు కార్యక్రమం నందు పెద్ద సంఖ్యల ఇమామూల సంఘం నాయకుడు మామూల సంఘం నాయకలు పాల్గొన్నారు.

# మంత్రి ఫరూక్ ను కలిసిన నంద్యాల ఐఎంఏ నూతన కార్యవర్గ బృందం

**సామాజిక సేవలు, వైద్య శిబిరాలు కొనసాగించాలని ఐఎంఏ ను కోరిన మంత్రి ఫరూక్.**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల ఐఎంఏ ఇటీవల నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ ఎం డి ఫరూక్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో నంద్యాల ఐఎంఏ నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ లో 500 మంది వైద్యులు పట్టణంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని, సామాజిక సేవలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవ చేస్తున్నారని అభినందించారు. నూతన కార్యవర్గం కూడా భవిష్యత్తులో మంచి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఏ గత సంవత్సరం చేసిన కార్యక్రమాలకు రాష్ట్రంలో ఉత్తమ శాఖ పురస్కారం, ఉత్తమ మహిళా వైద్య విభాగ సామాజిక సేవా పురస్కారం తో పాటు డాక్టర్ మధుసూదనరావుకు ఉత్తమ అధ్యక్షుడు పురస్కారం ప్రకటించారని 22వ తేదీ రాజంపేటలో జరిగే రాష్ట్రస్థాయి ఐఎంఎ సదస్సులో ఈ పురస్కారాలు అందిస్తారని మంత్రికి వివరించారు. ఐఎంఏ నాయకులు మంత్రి ఫరూక్ ను శాలువా గజమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ ,ఐఎంఏ నంద్యాల నూతన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి , కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, నంద్యాల ఐఎంఏ అకాడమిక్ విభాగం కార్యదర్శి డాక్టర్ లలిత, మిషన్ పింక్ హెల్త్ సమన్వయకర్త డాక్టర్ ఆరిఫా భాను పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో నంద్యాల పోలీస్ శాఖకు బొలెరో నియో వాహనం

**శాంతిభద్రతల నిర్వహణ, పోలీసు శాఖ బలోపేతం కోసం అప్పగించబడింది..**



**నంద్యాల క్రైం, నవంబర్ 20(రిపబ్లిక్ న్యూస్):** శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ కోసం, ఎంపీ నిధుల నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్‌కి శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ కోసం ఒక బొలెరో నియో వాహనాన్ని అందజేశారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి లాంచనప్రాయంగా జెండా ఊపి ప్రారంభించారు. అత్యవసర సమయాల్లో, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం అందించడానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రజా భద్రతను మెరుగుపరచడానికి మరియు పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ఈ వాహనాన్ని అప్పగించారు. ఈ వాహనం ప్రత్యేకంగా పెట్రోలింగ్, చిన్న పిల్లలు, మహిళల భద్రత మరియు అత్యవసర కాల్‌ల కోసం ఏర్పాటు చేయబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలు మరియు పిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తి యాప్ సేవలను రూపొందించింది, అంటే పాఠశాలలు మరియు కళాశాలలలో పెట్రోలింగ్, ఈవ్-టీచింగ్, లైంగిక వేధింపులు, బలవంతపు బాల్య వివాహం, గృహ హింస బెదిరింపులు మొదలైనవి. ఈ వాహనాన్ని పోలీసు అధికారులు సంఘటన స్థలానికి వెంటనే చేరుకుని బాధితులకు సహాయం చేయడానికి ఉపయోగిస్తారు.

# మంత్రి ఫరూక్ ను కలిసిన నంద్యాల టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్

**అర్హులైన టీవీ టెక్నీషియన్స్ కు ఇంటి స్థలాల కోసం మంత్రికి వినతి.**

**సానుకూలంగా స్పందించి సహకారం అందిస్తామన్న మంత్రి ఫరూక్.**



**నంద్యాల బ్యూరో, నవంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్. ఎమ్.డి. ఫరూక్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి అర్హులైన టీవీ టెక్నీషియన్స్ కు ఇళ్లస్థలాలు కేటాయించ మని వినతిపత్రం సమర్పించారు.టీవీ టెక్నీషియన్స్ కు మెప్మా ద్వారా శిక్షణ ఇప్పించారని,టీవీ టెక్నీషియన్ లో చాలామంది పేదవారు ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మెప్మా ద్వారా రుణాలు అందజేయడానికి సహకరించాలని నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు కన్నయ్య,నంద్యాల పట్టణ టీవీ టెక్నీషియన్స్ సంఘం అధ్యక్షులు జయపాల్ మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అర్హులైన వారికి తప్పనిసరిగా ఇల్లు లేదా ఇంటి స్థలాలు కేటాయించి సహాయం చేస్తామన్నారు.తమ వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ కు అసోసియేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట శివ యాదవ్, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, సంయుక్త కార్యదర్శి ఎల్లా గౌడ్, కోశాధికారి వీరారెడ్డి, సహకోశాధికారి కిషోర్ కుమార్, పట్టణ సంఘం గౌరవ అధ్యక్షులు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



**మల్లాపూర్ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్, రాఘవపేట్ మరియు ఓబులాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహణ, సౌకర్యాలు మరియు ధాన్యం వాహనాల రాకపోకలను పరిశీలించి, ట్రక్‌షీట్లలో నమోదైన ధాన్యం వివరాలను తనిఖీ చేసి, గత ఏడాది వచ్చిన వడ్లతో పోల్చి ప్రస్తుత సీజన్ రికార్డులను విశ్లేషించారు. రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు చేరిన మొత్తం ధాన్యం, ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉంది అనే అంశాలను సమీక్షించారు. కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా వేగవంతమైన కొనుగోలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే రైస్‌మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని, లారీ రవాణాలో ఎలాంటి షార్టేజ్ లేకుండా నిశితమైన పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ధాన్యం బరువు కొలతలు, తేమ శాతం పరీక్షలు, సంచుల సీలింగ్, రసీదుల జారీ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు త్రాగునీరు, నీడ, టోకెన్ వ్యవస్థ, రద్దీ తగ్గించే చర్యలు వంటి సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. అధికారులు నిరంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ, సెంటర్ ఇంచార్జి లతో సమన్వయం చేసుకుంటూ కొనుగోలు సజావుగా జరిగేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డీసీఓ మనోజ్ కుమార్, ఎంఆర్ఓతో పాటు సంబంధిత శాఖ అధికారులందరూ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజక వర్గ ఇంచార్జి
# కంఠరెడ్డి తిరుపతి రెడ్డి ఆర్థిక సాయం



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)**
మెదక్ జిల్లా హావేళ్ళి మండలం శమ్నాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి ఆర్థిక సాయం గా మెదక్ బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి వారి కుటుంబాలకు 5000 రూపాయలు చొప్పున అందించడం జరిగింది మొదటగా జోగేళ్ళి కుమార్ మరియు పక్కిరి నజీర్ అలాగే కాటిపడేలా నర్సమ్మ, ఈ మూడు కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండదండలు ఉంటాయని తెలియజేస్తూ ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శమ్నాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిజ్జని వినయ్ కుమార్, రవి, రామ్ రెడ్డి, హరీష్, సిద్ధిరాములు, రాజయ్య, యాదగిరి, ప్రవీణ్ గౌడ్, బి. శేఖర్, పోచయ్య ,చాకలి అశోక్, రంజిత్, రాజు, బాల్లేష్, నాగరాజు, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గోన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి
## రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలు, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది, ఎన్నికల సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు ఎస్పి మహేందర్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డీవో రమాదేవి సమావేశం




**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20( రిపబ్లిక్ న్యూస్ )**
మెదక్ జిల్లాలోని 34-మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలన్నీ బూత్ లెవెల్ ఏజెంట్ ల జాబితాను సమర్పించాలని %=ఞా% రమాదేవి సూచించారు. గురువారం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిదులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలో 278 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని ప్రతి పోలింగ్ బూత్ కు ఒక బూత్ లెవెల్ ఏజెంట్ ను అన్ని పార్టీలు నియమించి ఆ పంపిచాల్సి జాబితాను వెంటనే సమర్పించాలని సూచించారు. ఆ జాబితాను ఎన్నికల కమిషన్ కు ఉందన్నారు. %=ఞా% గారి అద్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి %దీజీ% ప్రతినిది ప్రభుదేవా, కాంగ్రెస్ నేతలు పవన్, నవీన్ %దీూా% ప్రతినిధి సిద్దిరములు హజరయ్యారు. మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, %ూూా% బలరాములు, సిబ్బంది ప్రశాంత్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

## జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రోషిని జైస్వాల్ సన్మానించిన
### జగిత్యాల జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినెటర్ బొద్దుల శివ కుమార్




**రాయికల్ పట్టణం నవంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్):** జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రోషిని జైస్వాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినెటర్ బొద్దుల శివ కుమార్ శాలువతో సన్మానం చేయడం జరిగింది తదుపరి జిల్లాలోని యూత్ కాంగ్రెస్ ఎదుర్కొంటున్న సమస్యలపై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం అయినది ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు, మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కో ఆర్డినెటర్స్ తదితరులు పాల్గొన్నారు

## పెద్దపల్లి నుండి కరీంనగర్ కు వచ్చి 53 వ
# రక్తదానం చేయడం ఒక గొప్ప మానవతా సేవ

**-హాట్సప్ టూయూ మెగా స్టార్ సీనియర్ అభిమాని**

**-.అత్యవసర పరిస్థితిలో పాము కాటేసినా స్త్రీకి అత్యంత అరుదుగా దొరికే ఏబీ నెగెటివ్ రక్తదానం**




**రాయికల్ పట్టణం నవంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడి మడుగుకి చెందిన జయ అనే స్త్రీ కి పాము కటేసి కరీంనగర్ లోని అపోలో హాస్పిటల్ చేర్పించగా అత్యంత అరుదుగా దొరికే ఏబీ నెగటివ్ రక్తము అత్యవసరం అవగా రాయకల్ సోషల్ వర్కర్ మున్న కరీంనగర్ చెందిన గాలిపెల్లి కుమార్ కు ఫోన్ ద్వారా తెలియపరచగ, పెద్దపల్లి రాఘవపురు కు చెందిన చిరంజీవి అభిమాని శ్రవణ్ కు చెప్పగా వెంటనే పెద్దపల్లి నుండి కరీంనగర్ కు వచ్చి తన అమూల్యమైన ఏబీ నెగటివ్ బ్లడ్ 53 వసారి రక్తదానం చేపించిన గాలిపెల్లి కుమార్ మాట్లాడుతూ అత్యంత అరుదుగా దొరికే రక్తదానం చేయడం ఒక గొప్ప మానవతా సేవ. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడటం ఒక అద్భుతమైన అనుభూతినిస్తుంది ఈ సమయంలో రక్త నిల్వలు తక్కువగా ఉండే అవకాశాలు ఉంటాయి కాబట్టి, రక్తదానం చేయడం చాలా ముఖ్యం అని తెలిపారు రక్త దాన%శీ% అంటే గుర్తుకు వచ్చేది మెగా అభిమానులు. రక్తదానం చేయడం ఒక కర్తవ్యం కాదు అది మనసు చూపే సేవ"స్వచ్ఛందంగా రక్తదానానికై ముందుకు రండి ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడండి స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేసిన శ్రవణ్ అనునిత్యం ఆపదలో ఆదుకుంటున్న గాలిపెల్లి కుమార్ మున్న తరపున పేషెంట్ వారి తరపున కృతజ్ఞతలు తెలిపారు..

## కొత్తపేట నాగలయాదేవాలయం వద్ద
# అయ్యప్ప పాట చిత్రీకరణ



**రాయికల్ పట్టణం నవంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట నాగాలయం పరిసరాలలో అయ్యప్ప పాట చిత్రీకరణ కళాత్మకంగా జరిగింది శ్రీరాముల సత్యనారాయణ రచన గానంతో రూపొందిన ఈ అయ్యప్ప భక్తి గీతం సత్తన్న పాటలు యూట్యూబ్ ఛానల్ ద్వారా త్వరలో విడుదల కానుంది ఈ చిత్రీకరణలో కడకుంట్ల సాత్విక్ అయ్యప్ప స్వామి పాత్రలో నటించగా అయ్యప్ప భక్తుడిగా శ్రీరాముల సత్యనారాయణ నటించారు కెమెరామెన్ సాయి ప్రత్యేక దృశ్యాలను చిత్రీకరించారు. భక్తి భావం నిండిన ఈ గీతం భక్తులను ఆకట్టుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.

## పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉండాలి
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 20 ( రిపబ్లిక్ న్యూస్)**
పారదర్శకంగా స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు అందరూ సిద్ధంగా ఉండాలని రాహుల్ రాజ్ గూగుల్ మీట్ ద్వారా అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 492 గ్రామ పంచాయతీలకు, 4,220 వార్డులకు ఎన్నికల కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చిన అధికారులందరూ సంసిద్ధంగా ఉండాలని మీ సందర్భంగా అధికారులు ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గూగుల్ మీట్లో జెడ్పిసిఓ ఎల్లయ్య, పంచాయతీ అధికారి యాదయ్య, తాహాసిల్దారు ఎంపీడీవోలు ,ఎంపిఓలు, అధికారులు పాల్గొన్నారు.

## కొట్టాల గ్రామంలో అధిక సాంద్రత ప్రత్తి ప్రదర్శనలపై క్షేత్ర దినోత్సవం



**ఆందోల్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 20 ( రిపబ్లిక్ న్యూస్)** ఈరోజు అందోల్ మండలం, కొట్టాల గ్రామంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సంగుపేట్ వారి ఆధ్వర్యంలో %వీ%. చంద్ర శేఖర్ రెడ్డి అనే రైతు క్షేత్రం దగ్గర అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేసిన ( %ఎణూూ% ) ప్రత్తి పంటపై క్షేత్ర దినోత్సవము ( %×జూ= -జ×జ=% నాగ్ పూర్) నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ గారు మాట్లాడుతూ అధిక సాంద్ర పద్ధతిలో వేసిన ప్రత్తి పంట గురించి రైతులతో మాట్లాడుతూ సాధారణ ప్రత్తి సాగు కంటే ఈ అధిక సాంద్రత ప్రత్తి సాగు పద్ధతిలో సాగు చేస్తే మేలైన దిగుబడి, మొక్కల సంఖ్య పెరిగి, అనగా ఎకరాకు 22,222 లేదా 25,000 మొక్కలు వస్తాయి, తక్కువ పంటకాలము వల్ల ఒకేసారి పూత కాయలు రావడం వలన పంట తొందరగా చేతికి వస్తుంది, తద్వారా గులాబి రంగు కాయ తొల్చు పురుగు బారి నుండి తప్పించుకొని నికర ఆదాయంను పొందవచ్చు అని తెలిపారు, ఈ పద్దతిలో సాడు చేయడం పూత కాత బాగా వచ్చిందని రైతు తన సాగు అనుభవాలు మిగతా రైతులతో పంచుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కే. శివ ప్రసాద్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో రైతులు మొదటి పంట పూర్తికాగానే రెండవ పంట విత్తుకొనుటకు ఆస్కారం ఉంటుంది అన్నారు. కార్యక్రమంలో జోగిపేట్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. రమాదేవి మండల వ్యవసాయ అధికారి శ్రీహరి, ఏ. ఈ. ఓ.లు, యంగ్ ప్రొఫెషనల్ - 2 రేఖా మనోజ్, యంగ్ ప్రొఫెషనల్ - 1 ఎస్. శ్రీకాంత్, కే. ఆకాష్, నూజివీడు సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ శివ కుమార్, వేద సీడ్స్ మార్కెటింగ్ మేనేజర్ బాలాజీ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చౌటాకూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట యువ రైతు హల్చల్
### ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ దూడ మల్లేశం అనే రైతు




**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 20( రిపబ్లిక్ న్యూస్)**
చౌటాకూర్ శివారులోని సర్వే నంబర్ 15/27,15/31 లో గత 50 సంవత్సరాలుగా కబ్జాలో ఉండి సాగు చేస్తున్న 2 ఎకరాల 37 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా ... పర్వత్ విజయభాస్కర్ రెడ్డి, పర్వత్ విష్ణువర్ధన్ రెడ్డి, పర్వత్ అన్వేష్ రెడ్డిలు వేధిస్తున్నారు అంటూ బాధితుడి ఆరోపణ
ఈ భూమికి సంబంధించిన ఒప్పంద లిఖిత పత్రాలు బాధితుడి వద్ద లేకపోవడంతో ఏమి చేయలేమంటూన్న రెవెన్యూ అధికారులుతనకు న్యాయం చేయాలంటూ రెవెన్యూ అధికారులను కోరినా బాధితుడు దూడ మల్లేశం

# యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి రోషిని జైస్వాల్ సన్మానించిన రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ నాయకులు






**రాయికల్ పట్టణం, నవంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం ఇందిరా భవన్ లో నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రోషిని జైస్వాల్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగిత్యాల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఇంచార్జి జుబేర్ అహమ్మద్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి విన్నూత్న రెడ్డి హాజరు అయ్యారు ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ భీరం రాజేష్ మాట్లాడుతూ జిల్లాలో యూత్ కాంగ్రెస్ అనుభవిస్తున్న సమస్యల గురించి వివరించడం జరిగింది,గ్రామ స్థాయి,మండల్ స్థాయి,అసెంబ్లీ స్థాయి కమిటీలు వేయడం జరుగుతుంది అని కొనియాడారు రాష్ట్ర రాజకీయాల్లో అయిన దేశ రాజకీయాల్లో అయిన యూత్ కాంగ్రెస్ వెన్నముకల పనిచేస్తుంది తదుపరి రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ సభ్యులు శాలువతో అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్,రాయికల్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి జలంధర్,ఉపాధ్యక్షులు,జక్కుల సాగర,గుమ్మడి సంతోష్,రాయికల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాపురపు రాజీవ్,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినెటర్ బొద్దుల శివ కుమార్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# రాయికల్ చిలువేరు గంగారం మృతి పట్ల
# కేశవ్ నగర్లో విషాదఛాయలు!!

**రాయికల్ పట్టణం నవంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాలజిల్లా రాయికల్ పట్టణం కేశనగర్లో రాయికల్ మండ మ్యాథరి సంఘం అధ్యక్షులు చిలువేరు సురేష్ తండ్రి ఉదయం తన ఇంటి వద్ద చిలువేరు గంగారం 88 మరణించారు ఆయన గత కొన్ని రోజులు నుండి ఆనారోగ్యంతొ మంచిగా లేకుండా ఇంట్లోనే ఉంటూన్నాడు అతనికి నలుగురు కుమారులు అతని భార్య గత మూడు సంవత్సరాల క్రితం చనిపోయింది చిలువేరు గంగారం బీడీ కమిషన్ ఏజెంట్గా ఉండేను రాయికల్ కేశవ్ నగర్ లో ఆయన చనిపోవడం పట్ల కేశవ నగర్లో విషాదఛాయాలు అలుమునుకున్నాయి అతని మరణం పట్ల రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి సింగల్ విండో అధ్యక్షులు ఏనుగు మల్లారెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షుడు గన్నవరం ప్రభాకర్ పడిగల రవీందర్ రెడ్డి పట్టణ శాఖ బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మేకల రమేష్ పట్టణ బిజెపి అధ్యక్షుడు కురుమ మల్లారెడ్డి జగిత్యాల జిల్లా యువజన సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివకుమార్ మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషేర్ బత్తిని భూమయ్య రాయికల్ మాజీ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు సురకంటి రాజిరెడ్డి గట్టు లక్ష్మీ నరసయ్య మామిడాల రాజశేఖర్ గంగరాజము రమేష్ బీంగి నాగరాజు దాసరి గంగాధర్ కనికరపు దినేష్ బత్తిని బాబు 7వార్డ్ కాంగ్రెస్ నాయకులు దువ్వాకా రెడ్డి వూరేడి లచ్చమ్ము సంతాపం తెలిపారు

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలి

### యాలాల మండల వీఆర్ఏ ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్



**యాలాల.. నవంబర్ 20. (రిపబ్లిక్ న్యూస్).** వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలివ్వాలని యాలాల మండల వీఆర్ఏ ల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ యాలాల తహసీల్దార్ వెంకట స్వామీ కి గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రం లో 20వేల 555 మంది వీఆర్ఏ లు ఉన్నారు. ర 2020 సంవత్సరంలో 80 రోజుల పాటు సమ్మె చేస్తే అప్పటి ప్రభుత్వం జి. ఓ. సంఖ్య 81, 85 తీసుకువచ్చి వారిలో విద్యార్హతలను బట్టి కొంత మందిని వివిధ శాఖలలో సర్దుబాటు చేయడం జరిగింది. సర్దుబాటు చేయగా మిగిలిన 3,797 మది వీఆర్ఏ లు ఇంకా రెవెన్యూ శాఖలోనే కొనసాగుతున్నారు. వీరందరు 20,555 మంది చేసే రెవెన్యూ పనులను 3,797 మంది చేస్తున్నారు. వీరి యొక్క తల్లి దండ్రులు అనారోగ్యం పాలై వారి ఉద్యోగాలు వారి సంతానం చేస్తున్నారు. ఉద్యోగం వస్తుందనే ఆశతో వీరు ఉన్న భూముల ను అమ్ముకుని తమ అన్నదమ్ములకు ఇచ్చి ఉద్యోగం రాక అప్పులపాలు అవుచున్నారు. కావున 61 సంవత్సరాలు పై బడిన వారి వారసులకు ఉద్యోగాలు ఇస్తే కొత్తగా ఉద్యోగాలు సృష్టించవలసిన అవసరం రాదు కావున వెంటనే వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని యాలాల మండల తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు.

# స్వాతంత్ర సమరయోధులు బస్వ మనయ్య గారి జయంతి కార్యక్రమం జోగుపేటలో




**ఆందోల్ ప్రతినిధి నవంబర్ 20 ( రిపబ్లిక్ న్యూస్ )**



స్వాతంత్ర సమరయోధులు జోగిపేట ప్రాంతానికి చెందిన బసవ మానేయ గారు జోగుపేట ప్రాంతంలో జన్మించి స్వాతంత్రం పోరాటంలో భాగస్వాములై నైజాం పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటంలో స్ఫూర్తిదాయకంగా నిలిచిన బసవ మా అన్నయ్య గారు ఈ జోగుపేట నివాసి అయినందుకు జోగిపేట ప్రాంత ప్రజలందరూ చాలా గర్వపడుతున్నారు జోగిపేట ప్రథమ ఆంధ్ర మహాసభ కు పుట్టినిల్లు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గ్రంథాలయ ఉద్యమం ఇక్కడ నుంచి జరగడం అప్పుడు జిల్లాలో విశిష్ట స్థానాన్ని సంపాదించుకోవడంలో బసవ మానయ్య పాత్ర కీలకం మానయ్య జోగిపేట ప్రాంత ప్రజలు పెద్దలు యువకులు విద్యార్థిని విద్యార్థులు అందరు కలిసి జన్మదినాన్ని పురస్కరించుకొని జోగిపేటలో ప్రసిద్ధిగాంచిన క్లాక్ టవర్ వద్ద జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

# ప్రజలకు ప్రభుత్వంకు వారధి గా ఉండే "వార్తాపత్రిక"వార్తలను కలెక్టర్కు ప్రజా ప్రతినిధులకు
# చేరావేయడంలో అధికారుల విఫలం -?

**రాయికల్ పట్టణంనవంబర్ 20, ( రిపబ్లిక్ న్యూస్)**
పారిశుద్ధ్యం లోపించి జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం చెత్తతో నిండిపోయిన పట్టించుకునే వారే కరువయ్యారు గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు పారిశుద్ధ సిబ్బంది తక్కువ ఉన్నప్పుడు గ్రామ సర్పంచ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి ఆధారంతో రాయికల్ గ్రామం ఎలాంటి సమస్యలు లేకుండా ఉండెను కానీ ఒక 7 సంవత్సరాల క్రితం మునిసిపాలిటీగా ఏర్పడిన నుండి సమస్యలు మొదలయ్యాయి రోడ్లపై చెత్త పేరుకుపోవడం మురికి కాలువలు శుభ్రం చేయక అపరిశుభ్రంగా ఉన్నాయి రోడ్లపై కూడా చెత్త పేరుకుపోయిన పట్టించుకునే నాధుడే లేడు గతంలో గ్రామపంచాయతీ ఉన్నప్పుడు ఒక ట్రాక్టర్లు కొనుగోలు చేసి సర్పంచ్ గా డాక్టర్ మోర ఆంజనేయులు అట్టి ట్రాక్టర్ను కొనుగోలు చేసి వీధులలో ఉన్న చెత్తను ఆ ట్రాక్టర్ ద్వారా తరలించారు అప్పుడు ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా సాగిపోయింది ఇప్పుడు ఆటో వ్యాన్లు ఒక ట్రాక్టర్ కిరాయిపై నడుస్తున్న మోర కళావతి ట్రస్ట్ పై ఉన్న ట్రాక్టర్లు కేవలం డిజిల్ పోయించి గ్రామం మున్సిపాలిటీకి ట్రాక్టర్లు అప్పచెప్పారు కిరాయి మాత్రం లేదు డ్రైవర్ కు మాత్రం జీతం ఇవ్వాలి రాయికల్ పట్టణములో 25 వేల వరకు జనాభా కల్గిఉన్న ఇండ్లు మాత్రం 4000 లోపు ఉన్న 12 వీధులలో వార్డ్ మెంబర్లుగా ఉన్నారు పారిశుద్ధ్య సిబ్బంది మేజర్ గ్రామపంచాయతీ ఉన్నప్పుడు దాదాపు 26 వరకు ఉండవచ్చు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత ఆరు ఆటో వ్యాన్లు ఒక ట్రాక్టర్ ఉండేను అప్పుడు పాలకవర్గం చేతిలో పారిశుధ్యం సిబ్బంది సరిపోవడం లేదని ఎమ్మెల్యే





సంజయ్ కుమార్ సహకారంతో కలెక్టర్ అనుమతితో 31 మంది కొత్తగా రోజువారి పారిశుద్ధ సిబ్బందిని ఏర్పరచుకున్నారు అప్పుడు పట్టణంలో ప్రతి వీధిలో చెత్త ఉండకపోవడం పరిశుభ్రంగా పాలకవర్గం ఉంచిన కానీ 31 మందినీ పాలకవర్గం ఏర్పరిచిన జీతాలు మాత్రం మూడు నుండి ఆరునెలల వరకు చెల్లిస్తున్నారు కానీ పాలకవర్గం వ్యవది అయి పోయిన నుండి ఆ సిబ్బందిని మునిసిపల్ కమిషనర్ తీసివేసరు అప్పటినుండి మొదలైంది పారిశుద్ధ్య లోపం 12 వార్డులలో 15 రోజులకు ఒకమారు ఆటో వ్యాన్ వచ్చి చెత్తను సేకరిస్తుంది నెల రోజుల వరకు రాకుండా ఉన్న రోజులు కూడ ఉన్నాయి పెరుగుతున్న జనాభా ప్రకారం ప్రతి ఇంటిలో రెండు రోజుల్లో కుక్క మారు అటోవ్యన్ వచ్చి తీసుకెళ్తే బాగుండునని ప్రజలంటున్నారు పెరుగుతున్న ఇంటి టెక్స్ లకుగాను అంత సరిపోయే మున్సిపల్ సిబ్బంది లేక ప్రతి వాడలో చెత్త పేరుకు పోతుంది మరి ఎలా అని ప్రజలు ప్రశ్నించుకుంటున్నారు దీనికి పరిష్కారం చూపే మార్గం లేదా అంటూ ప్రజలంటూన్నారు మాకు పరిశుభ్రత అవసరం మమ్ములను ఏమి చేయమంటారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు గతంలో 57 మంది సిబ్బంది ఉన్నప్పుడు జీతాలు సరైన సమయంలో ఇవ్వలేకపోయామని ఇప్పుడు 27 మంది సిబ్బంది ఉండటం వల్ల ప్రతినెల జీతాలు చెల్లిస్తున్నట్టు మున్సిపల్ కమిషన్ మనోహర్ గౌడ్ తెలిపారు ""ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే పత్రికల వార్తలను ప్రజా ప్రతినిధుల వద్ద ఉన్న పిఏలు అలాగే జిల్లా కలెక్టర్ వద్ద ఉన్న కిందిస్థాయి సిబ్బంది కలెక్టర్కు ఎందుకు వివరించడం లేదు మరి ప్రజల సమస్య ఏ విధంగా ప్రభుత్వ దృష్టికి పోవాలి దీన్నిబట్టి చూస్తే కింది స్థాయి అధికారుల పై కలెక్టర్ ప్రజాప్రతినిదులు పట్టు కోల్పోయరు"" ఇప్పటికైనా సిబ్బందిని ఏర్పాటు చేయాలని మూలానపడ్డ ఆటోవ్యాన్లాను రిపేర్ చేయించి పరిశుభ్రత గురించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్, కలెక్టర్ను ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డిని, నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ లను రాయికల్ పట్టణ వాసులు కోరుతున్నారు

# పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య

**యాలాల..నవంబర్ 20. (రిపబ్లిక్ న్యూస్).** పెండింగ్ కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించడం తో పాటుగా వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య సూచించారు. గురువారం ఎస్సై విటల్ రెడ్డితో కలిసి యాలాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల విధుల గురించి మరియు ఫిర్యాదు దారుడి నుండి ఫిర్యాదు స్వీకరించే విధానం, ప్రతీ రోజు వాహనాల చెకింగ్ చేయాలని అలాగే నేర విచారణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు టెక్నాలజీని వినియోగించాలన్నారు. పీఎస్ లో నమోదు అయ్యే కేసుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో పొందుపరచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రెగ్యులర్ గా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేయాలని ఓపెన్ డ్రింకింగ్ వంటి వాటిని నిర్మూలించాలని అన్నారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ గుర్తించి ఆయా శాఖల సమన్వయంతో ప్రమాదాలను





నియంత్రించాలని తెలిపారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల నివారణ తో పాటుగా ఇతర ప్రాంతాల నుంచి సరఫరా చేసే వారిపై నిఘా ఉంచాలన్నారు. యువత గంజాయి భారిన పడకుండా విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు అమ్ముతున్నట్లు రవాణా చేస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం నిరంతరం పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

పెండింగ్ కేసుల సంఖ్యను తగ్గించేలా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు విఠల్ రెడ్డి, విఠల్ సిబ్బంది రాములు గౌడ్, ప్రశాంత్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, జగదీష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

# మల్లాపూర్ మండలంలోని మార్కెట్ యార్డును సందర్శించిన జగిత్యాల జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**మెట్టుపల్లి, నవంబర్ 20, రిపబ్లిక్ న్యూస్ :-**
40 రోజులగా మొక్కజొన్న కొనుగోలులో జాప్యం జరుగుతోందని రైతులు వివరించగా, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు సూచనలు చేశారు..వారం రోజులుగా మ్యాచర్ యార్డుకు రాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తీసుకున్న ఫిర్యాదును పరిగణించిన విద్యాసాగర్ రావు,



డీఎం మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు.అలాగే%౫%రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే తరలింపు, బరువు తూకం ప్రక్రియలను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. యార్డులో అవసరమైన గనులు, బస్తాలు, సిబ్బంది వంటి సౌకర్యాలను పెంచాలని అధికారులను కోరారు..రైతులు ఉదయం వచ్చిన వెంటనే వారి ధాన్యం నమోదు, స్లిప్పింగ్ ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.. రైతుల పట్ల ఉన్న నిబద్ధతను నిలబెట్టే విధంగా అన్ని కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని చెప్పారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ తమ వంతు కృషి చేస్తామని విద్యాసాగర్ రావు గారు హామీ ఇచ్చారు..



# సొసైటి సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం

**మల్లాపూర్ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
రైతులు ఆరగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలంటే అడుగడుగునా కష్టాలే, ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి పంటని అమ్ముకుంటే ఆ ధాన్యం రైస్ మిల్లుకు చేరేదాకా రైతులకు విపత్కర పరిస్థితి, సెంటర్ నిర్వాహకులు మాత్రం తూతూ మంత్రంగా పని చేస్తూ బిల్లులు మాత్రం వేలలో వసూలు చేస్తున్నారు. ఇదేందని ప్రశ్నించే రైతుల వద్ద కన్నెత్తి కూడా చూడడం లేదు. రేగుంట గ్రామంలో దాన్యంతో వెళుతున్న ఒక లారీ నిన్న దిగబడితే జెసిబితో నెట్టి తీయించారు.ఈరోజు కూడా అదే ప్లేస్ లో మళ్లీ లారీ దిగబడింది. అయిన పట్టించుకునే నాదుడే లేరు.లారీ బోల్తా పడితే రైతులు నష్టపోతారు కాబట్టి ఇకనైనా అధికారులు స్పందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం లారీలు వెళ్లెలా గుంతలు పూడ్చాలని రైతులు కోరారు.



## పోటా పోటీగా అట్టహాసంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి
# ఇన్ని రోజులైనా ఇంకా ప్రారంభం కాని కొనుగోళ్లు

**వరి కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటు -కొనుగోలు కేంద్రాల్లో విపరీతమైన చలిలో రైతుల పడిగాపులు**





**యాలాల...నవంబర్ 20. (రిపబ్లిక్ న్యూస్ ).** వికారాబాద్ జిల్లా యాలాల మండలం లో ఇంకెప్పుడు వరి కొనుగోళ్లు ప్రారంభిస్తారని ప్రజా సంఘాల నాయకులు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుగ్గప్ప, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా గురువారం యాలాల మండల కేంద్రం లోని వరి కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లో వరి కొనుగోలు కేంద్రాలను అట్టహాసంగా పోటాపోటీగా ప్రారంభించినారు. రైతులు ఆరు మాసాలు పంటను కష్టపడి పండించిన పంటను వర్షాల నుండి సగం పంట నష్టపోయి మిగిలిన పంటను రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకుని వచ్చారు. ధాన్యాన్ని తీసుకుని వచ్చి దాదాపుగా మూడు వారాలు దగ్గర గడిచిపోయాయి. ప్రతీ రోజు రైతులు కేంద్రాలకు వచ్చి ధాన్యాన్ని ఎండబెట్టిన తరువాత పందుల బారి నుండి కాపాడుకోవడానికి నానా తంటాలు పడవలసి వస్తుంది. ముందే ప్రస్తుతం విచిత్ర వాతావరణ పరిస్థితులు ఉన్నాయి. దీనికి తోడు చలికాలం రాత్రి పూట ధాన్యాన్ని కాపాడుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారు. వరి కొనుగోలు కేంద్రాలను పారంభించడానికి ఉన్న ఉత్సాహం ధాన్యాన్ని కొనుగోలు చేయడం లో లేదు. అట్టహాసంగా ప్రారంభించి వదిలేయడం లో అంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని మరియు ధాన్యాన్ని కొనుగోలుచేయక పోవడం సిగ్గుచేటని అన్నారు. రైస్ మిల్లర్ల తో అగ్రిమెంట్ కాలేదని కాలయాపన చేయడం తగదని ఇంకా ఎన్ని రోజులు రైతులు కొనుగోలు కేంద్రాల్లో వేచిచూడాలని ఇంకా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలి అని ప్రశ్నించారు. కావున వెంటనే రైతుల వరి ధాన్యాన్ని తూకం చేసి కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు అశోక్, శ్రీహరి, ఎరుకలి సాయిలు, బాయిమీది అశోక్, సంగేమ్ సాయిలు, ఉప్పరి సాయిలు, అన్నారం చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

# తెదేపా బలోపేతానికి కష్టపడిన వారందరికీ సముచితస్థానం

## : నాగేశ్వర్ నాయుడు





**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్**

తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందని చౌడేపల్లి మండల సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు నాగేశ్వర్ నాయుడు అన్నారు గురువారం మండలంలోని ఆమిని గుంట గడ్డం వారి పల్లి పెద్ద కొండా మరి పంచాయతీలలో సంస్థ గత ఎన్నికలను నిర్వహించారు తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు నాయకులు కార్యకర్తలను గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీగా చరిత్రకెక్కిందన్నారు నూతనంగా ఎంపికైన కమిటీ లు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దుర్గా పాల్గొని పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు ఆమెని గుంట పంచాయతీ అధ్యక్షుడిగా శంకర పరికిదొన పంచాయతీ అధ్యక్షుడిగా చంగల్ రాయుడు గడ్డం వారి పల్లి అధ్యక్షుడిగా మునివెంకటప్ప పెద్ద కొండ మర్రి సుబహాన్ లను అధ్యక్షులుగా, ఆమనగుంట పంచాయతీకి శంకర లను , పరికిదొన పంచాయతీ అధ్యక్షులుగా చంగల్ రాయాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు సైతం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు హరి రాయల్ , సీనియర్ నాయకులు ఆవుల రామచంద్రయ్య, పంజాని పల్లి బాబు, విజయభాస్కర్ రెడ్డి, జంపాల శ్రీనివాసులు, వేలూరు సుబ్రహ్మణ్యం, పూల చంద్రమౌళి ఆయా పంచాయితీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం కలెక్టరేట్ ,నవంబర్ 20,(రిపబ్లిక్ న్యూస్):**
బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఖచ్చితమైన నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కాలుష్య నియంత్రణ చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

### కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం తప్పనిసరి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ల్యాబ్ లు, క్లినిక్లు మరియు డయాగ్నస్టిక్ సెంటర్లు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏ పి పి సి బి) జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆసుపత్రులు బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణలో చట్టపరమైన నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోగులు, సిబ్బంది మరియు ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య వ్యర్థాలను సక్రమంగా వేరు చేసి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వర్తించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆసుపత్రులలో కాలం చెల్లిన మందులను సక్రమంగా ధ్వంసం చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అటువంటి మందులను సాధారణ చెత్తతో కలిపి పారబోసినట్లయితే పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పు కలుగుతుందని హెచ్చరించారు. అలాగే ఆసుపత్రుల చెత్తను సరైన విధంగా వేరు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. రెడ్, యెల్లో, బ్లూ, వైట్ రంగుల బయో కోడింగ్ బ్యాగులు ఉపయోగించి ఇంజెక్షన్ సూదులు, పత్తి, గ్లోవ్స్, శరీర వ్యర్థాలు వంటి బయోమెడికల్ వ్యర్థాలను వేర్వేరు సంచుల్లో వేరు చేయాలని సూచించారు. ఇది వ్యర్థాల శాస్త్రీయ నిర్వాహణకు కీలకమని అన్నారు. అదేవిధంగా, ప్రతి ఆసుపత్రి, క్లినిక్, ల్యాబ్ తమ వద్ద ఉత్పత్తి అయ్యే బయోమెడికల్ వ్యర్థాల వివరాలను " బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ యాప్ " లో ప్రతిరోజూ డేటా ఎంట్రీ చేయడం తప్పనిసరి తెలిపారు. డేటా ఎంట్రీ చేయని సంస్థలపై కాలుష్య నియంత్రణ మండలి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ "జీవవైద్య వ్యర్థ పదార్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం" అనే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఈఈ కిషోర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్.బి.విష్ణు మూర్తి, ప్రజారోగ్య శాఖ ఈఈ బి.ఆదినారాయణ, డీసీఎచ్ఎస్ డాక్టర్ జి. డేవిడ్ సిల్వన్ రాజు, ఐఎంఏ డాక్టర్ మురళి కృష్ణ, ఏపీఎన్ఎ డాక్టర్ విజయ్ కుమార్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.ఎల్. సుబ్రహ్మణ్యం, మున్సిపల్ సిబిఎంవిటీఎఫ్ అశోక్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నందిగామలో అంగరంగ వైభవంగా కోటిదీపోత్సవం

## భక్తుల సందోహంతో మార్మోగిన శివాలయం









**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణంలో వాసవి మార్కెట్ వారి ఆధ్వర్యంలో కోటిదీపోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. భారీ సంఖ్యలో భక్తులు హాజరై శివాలయం ప్రాంగణాన్ని నింపేశారు. పరమేశ్వరునికి రుద్రనమక%–%చమకపారాయణం, రుద్రాభిషేకాలు నిర్వహించడం తో ప్రాంతం అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.
తాళాయపాలెం శివస్వామి నేతృత్వంలో భక్తులు అఖండ దీపాలు వెలిగించి 'ఓం నమః శివాయ' నినాదాలతో ఆలయం ప్రాంగణాన్ని మార్మోగించారు.
కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, బీసీ చైర్మన్ చంద్రం, నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. భక్తుల పాల్గొనడం, శివనామ స్మరణతో కోటిదీపోత్సవం విశేషంగా జరగింది.

# శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ బాలాల దినోత్సవ వేడుకలు





**తాండూరు 20 నవంబర్ (రిపబ్లిక్ న్యూస్)** అంతర్జాతీయ బాలల దినోత్సవ వేడుకలను శ్రీ కృష్ణ వేణి టాలెంట్ స్కూల్ ఘనంగా నిర్వహించింది. గురువారం తాండూర్ పట్టణంలోని తులసి గార్డెన్ నందు శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు, సర్వోత్తమ్ రెడ్డి,జయవర్ధన్ రెడ్డి ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు వివిధ వేషధారణలతో ఆటపాటలతో సినీ గేయాల నృత్యాలతో అంగరంగ వైభవంగా ఆడి పాడారు. మరోవైపు విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు స్కూల్ నిర్వాహకులు సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు టీచర్లు తదితరులున్నారు

# వార్డు అభివృద్ధి కొరకు నిధులను కేటాయించాలి

**- 14వార్డు బీజేపీ పార్టీ ఇంచార్జి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనీకేల నవీన్**



**మెట్టుపల్లి:- నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్:-**
వార్డు అభివృద్ధి కొరకు నిధులను కేటాయించాలనీ 14వార్డు బీజేపీ పార్టీ ఇంచార్జి,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనీకేల నవీన్ అన్నారు.గురువారం పట్టణంలోని 14వార్డులో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజ్ లు నిర్మాణం చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ కు వినతిపత్రం అందజేశారు. వార్డులో విషజ్వరాలు,దోమలు విజృంభించడంతో కాలనీవాసులు అనారోగ్యం పాలవుతున్నారు. ఇటీవల మున్సిపల్ కు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల నుండి మెట్పల్లి పట్టణానికి 16.40 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని,ప్రతి వార్డుకి అభివృద్ధి పనుల కోసం నిధులను కేటాయించి వార్డులో నెలకొన్న సమస్యలను తీర్చాలని ఆయన కమిషనర్ కు ఇచ్చిన వినతిపత్రంలో వివరించారు.


# దీక్ష శిబిరాన్ని సందర్శించిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు



**మల్లాపూర్ నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** గత పదిరోజులుగ నిరాహార దీక్ష చేస్తున్న ఇనుగుర్తి సరితని పరామర్శించేందుకు వచ్చిన జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఇరవై ఏళ్ల నుండి అధికారంలో లేదని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత గల్లీ లీడర్లు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని, ఇకపైన ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఇప్పటికైన ఇటువంటి మూర?పు పనులు ఆపాలని లేకపోతే రాబోయే కాలంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారంగా ఎమ్మెల్యే చెబితే వినాలని కానీ అనధికారికంగా ఒక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెబితే అధికారులు వినడమేంటని ప్రశ్నించారు. మళ్ళీ అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీయెనని అప్పుడు ఒక్కొక్కరి లెక్కలు తేలుస్తామని, ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక మహిళకు ఇచ్చే గౌరవం ఇదేన అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సురకంటి తిరుపతి రెడ్డి ,మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సరకంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుందేళ్ళ నర్సయ్య, బిట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కు సీసీ కెమెరా లు ఏర్పాటు చెయించిన మాజీ సర్పంచ్ కుమారుడు గడ్డం దుర్గాప్రసాద్





**మెట్టుపల్లి, నవంబర్ 20 రిపబ్లిక్ న్యూస్:-**మెట్పల్లి మండలం మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంరక్షణ కొరకై విద్యాభిమాని గ్రామ ఉన్నతికై పాటుపడే వ్యక్తి మాజీ సర్పంచ్ స్వర్గీయ శ్రీ గడ్డం లక్ష్మారెడ్డి కుమారుడు గడ్డం దుర్గాప్రసాద్ ఆర్థిక సహకారంతో 13000 రూపాయల గల సోలార్ సిసి కెమెరా లు ఏర్పాటు చేయడం జరిగింది ముందుండి నడిపించిన గడ్డం దుర్గాప్రసాద్ కి ప్రభుత్వ పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వారి తో పాటు ఉపాధ్యాయులు, పీసు రాజేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి జాగ్రత్తగా వెళ్లాలి

**ఓర్వకల్ ప్రతినిధి, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్)**




గురువారం నాడు ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ ఒక ప్రకటనలో డ్రైవర్ల పై ఆయన ఒక మాట చెప్పారు, వీలర్ లో పోయే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, ఎందుకంటే మీపై మీ కుటుంబం నమ్ముకుని ఉంటుంది అది ప్రతి ఒక్కరు ఆలోచించాలి మేము చెప్పే ప్రతి మాట మీ మంచి కోసమే నని ఒకసారి మీ కుటుంబం గురించి ఆలోచించండి, మహిళలు కూడా స్కూటీలో వెళుతుంటారు వారు కూడా ఒకసారి మీ పిల్లల గురించి మీ ఇంట్లో మీ వారి గురించి మీ కుటుంబ గురించి ఆలోచించండి, హెల్మెంట్ తప్పనిసరిగా ధరించాలి మీ మంచి కోసమే మేము చెప్పే ప్రతి మాట మీ మంచి కోసమే అదేవిధంగా, కారు డ్రైవింగ్ చేసే వ్యక్తి తప్పనిసరిగా సీట్ బెల్ట్ తప్పనిసరిగా వేసుకోవాలి,అది కూడా మీ కుటుంబాన్ని మనసులో ఉంచుకొని చెబుతున్నాం ఎందుకంటే డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి మీ చేతుల్లో మీకు మీ కుటుంబం మరియు మీ ఎదురుగా వచ్చే వాహనాల కుటుంబాల గురించి కూడా ఒకసారి ఆలోచించండి, ఎదురుగా వచ్చే వాహనాలు మీ కార్లో ఉన్న వ్యక్తులు ప్రాణాలు మీ చేతిలో ఉంటాయి అది మీరు ఒక్కసారి ఆలోచించాలి ఎందుకంటే మేము చెప్పే ప్రతి మాట మీ మంచి కోసమే అది ప్రతి ఒక్క డ్రైవర్ ఆలోచించాల్సిన విషయం, మీ మంచి కోసమే చెబుతున్నాము ప్రతి ఒక్కరు ఆలోచించండి ఇంట్లో మీ కుటుంబాన్ని మనసులో ఉంచుకొని మీ ఎదురుగా వచ్చే వాహనాల మనసులో ఉంచుకొని వాళ్ళ కుటుంబాలను ఒకసారి ఆలోచించండి ఒక చిన్న తప్పు జరిగితే ఎంతో నష్టపోతారు, అందుకని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేసుకుంటూ వెళ్లాలి, మినిమం స్పీడ్ లో వెళ్లాలి పోలీసులు చెప్పే ప్రతి ఒక్క మాట మీ కుటుంబాలను ఎదుటి వాళ్ళ కుటుంబాలను మనసులో ఉంచుకొని చెబుతున్నాం, ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ తెలిపారు

# ఘనంగా ప్రపంచ వారసత్వ వారోత్సవాలు





**అనంతపురం ప్రతినిధి, నవంబర్ 20, (రిపబ్లిక్ న్యూస్):**
నగరంలో ఘనంగా ప్రపంచ వారసత్వ వారోత్సవాలను నిర్వహించారు. గురువారం పద్మ శ్రీ కల్లూరు సుబ్బారావు జిల్లా పురావస్తు ప్రదర్శనల శాలలో జరిగాయి. ప్రపంచ వారసత్వ వారోత్సవాలలో భాగంగా పురావస్తు మరియు ప్రదర్శన శాలల శాఖ, ఇంటాక్ చాప్టర్ అనంతపురము కన్వీనర్ ఆర్. రామకుమార్, ఇంటాక్ సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు. ఇందులో భాగంగా నాణేముల, స్టాంప్ ల ప్రదర్శనను ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శైలజ మాట్లాడుతూ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన నాణెములు, స్టాంప్ లను గురించి వివరించారు. ముఖ్యంగా నాణేముల, స్టాంప్ ల సేకరణ కర్త అయినంటువంటి గోవిందరాజులు గుప్త, పి.శివప్రసాద్ వారిని అభినందించారు. వీరి సేకరణలో అతి ప్రాచీన కాలమైన ఉత్తర భారతవనిలోని మహాజనపదాల కాలాల నుండి, మధ్యయుగం నాటి మహమ్మదీయ రాజ్యాల కాలాలకు చెందిన వివిధ పరిణామాలలో ఉన్నటువంటి బంగారు, వెండి, రాగి మరియు ఇత్తడి నాణేములు, వీటితో పాటుగా బ్రిటీష్ కాలంనాటి వివిధ రకములైనటువంటి నాణేములు, వివిధ దేశాలకు చెందినటువంటి స్టాంప్ లు సేకరించడం ప్రశంసనీయమని తెలియజేశారు. సేకరించిన వాటిని నేటి తరమునకు చూపించి అవగాహన పెంచడం ఉన్నతమైన విషయమని తెలిపారు. విద్యార్థులందరూ సందర్శించి తగు సందర్శనానుభూతిని పొందాలని వారు సూచించారు.

**నాణేములు, స్టాంప్ ల పై అవగాహన ప్రాధాన్యత**
**సహాయ సంచాలకులు యం.స్వామి నాయక్**

ఈ సందర్భంగా సహాయ సంచాలకులు యం.స్వామి నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణేములు, స్టాంప్ ల ప్రాధాన్యతను గూర్చి తెలియజేసి విద్యార్థులందరూ వాటిపై అవగాహనను పెంచుకోవాల్సిందిగా సూచించారు. అందులో భాగంగా మ్యూజియంను సందర్శించిన విద్యార్థులకు మ్యూజియంలోని పురాతన వస్తువులను గూర్చి క్షుణ్ణంగా తెలియజేశారు.

**సంస్కృతిని కాపాడుకోవలసిన బాధ్యత మన మీద ఉంది**

ఈ సందర్భంగా ఇంటాక్ సభ్యులు కృష్ణమూర్తి, కో కన్వీనర్, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సభ్యులు మాట్లాడుతూ మన వారసత్వము, సంస్కృతి ఘనతను కాపాడుకోవలసిన బాధ్యత మన మీద ఉందని పేర్కొన్నారు. ఇంటాక్ అనంతపురము చాప్టర్ ద్వారా నాణేముల, స్టాంప్ ల ప్రదర్శనతో విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించుట తమకు సంతృప్తిని కలిగించినదని పేర్కొన్నారు.



**విద్యార్థులు చరిత్ర, వారసత్వాన్ని గూర్చి అవగాహన**

లేడీస్ క్లబ్ సెక్రెటరీ పద్మనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమం ద్వారా విద్యార్థులందరూ గత కాలమునకు చెందిన నాణెములు, స్టాంప్ లను గూర్చి తెలుసుకొనే ఒక చక్కని అవకాశం కలిగినదని, విద్యార్థులు చరిత్ర, వారసత్వాన్ని గూర్చి తెలుసుకొని అవగాహన పెంచుకోవాల్సిందిగా సూచించారు. ప్రఖ్యాత విద్యావేత్త శ్రీ డాక్టర్ రమేష్ నారాయణ విద్యార్థులకు అనంతపురము జిల్లాలోని చారిత్రాత్మక ప్రదేశాలు, సంస్కృతి గురించి ఆహుతులందరికి వివరించారు. వివిధ పాఠశాలల నుండి కొన్ని వందల మంది విద్యార్థిని, విద్యార్థులు ఫాతిమా మున్నీసా బేగం అధ్యాపకుల ఆధ్వర్యంలో కేఎస్ఎన్ కళాశాల విద్యార్థులు, స్థానిక ప్రజలు ఈ ప్రదర్శనను వీక్షించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురావస్తు మరియు ప్రదర్శనల శాలల శాఖ సిబ్బంది, ఇంటాక్ చాప్టర్ అనంతపురము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్, గోరటిలపై ఎన్నికల కేసు కొట్టివేత



హైదరాబాద్,**:నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నల కు తెలంగాణ హైకోర్టులో ఊరట దొరికింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో వారిద్దరిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన కేసులో ఊరట లభించింది. 2023 ఎన్నికల సమయంలో తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద ఇంటర్వ్యూలు చేశారని కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోడ్ ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారనీ పోలీసులు కేసు పెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ప్రభుత్వ పథకాలపై గోరెటి వెంకన్నను కేటీఆర్ ఇంటర్వ్యూ చేశారని విచారణ సందర్భంగా పోలీసుల తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ది చేకూర్చే విధంగా ఆ ఇంటర్వ్యూ ఉందని తెలిపారు. అయితే, రాజకీయ లబ్ది కోసమే కేసు నమోదు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్, గోరెటి వెంకన్నపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

# స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై ప్రభుత్వానికి నివేదిక

## డిసెంబర్ 11లోపు నోటిఫికేషన్‌కు ఛాన్స్ -పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి

హైదరాబాద్,**:నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
:పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. పంచాయతీలు, వార్డుల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు 50 శాతం మించకుండా సిఫారసు చేసింది. డెడికేటెడ్ కమిషన్ ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేయనుంది. ఈనెల 24న హైకోర్టు విచారణకు ముందే రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను పూర్తి చేయనుంది. ఈనెల 24 లేదా 25న షెడ్యూల్ ప్రకటించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 12,733 పంచాయతీ, 1,12,288 వార్డుల్లో డిసెంబరు 16 వరకు మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. ఇదిలావుంటే వచ్చే నెల డిసెంబర్ 11వ తేదీ లోపు పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



చెప్పారు. గురువారం కామారెడ్డి జిల్లా భిక్కనూరులో జరిగిన సభలో ఆమె మాట్లాడారు. అనంతరం మండలంలోని బస్వాపూర్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ముందుగా గ్రామ పంచాయతీలకు, తర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఉంటాయని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు ముందుగా నిర్వహించకపోతే మార్చి నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు ల్యాప్స్ అవుతాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న రిజర్వేషన్ల ప్రకారమే 27 శాతం బీసీ రిజర్వేషన్లతో ముందుకు పోతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని తెలిపారు. భిక్కనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో రూ. 92.80 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క భూమిపూజ చేశారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలను కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. స్వయం ఉపాధితోపాటు వ్యాపార రంగంలో మహిళలు రాణించాలని.. ఇందుకోసం ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోందన్నారు.

# భార్యను గొంతుకోసి హత్య చేసిన భర్త

## కూతురిపై కూడా దాడి -మూడు వేళ్లు తెగిపోవడంతో ప్రాణాలతో బయటపడిన చిన్నారి
## భర్త అదుపులోకి తీసుకున్న ఖమ్మం పోలీసులు

**ఖమ్మంనవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**

ఖమ్మం నగరంలోనూ పగటిపూట భయాందోళనకు గురిచేసిన కిరాతక హత్య ఘటన చోటుచేసుకుంది. కొత్త మున్సిపాలిటీ సమీపంలోని లయన్స్ క్లబ్ పక్కనున్న సందులో భాస్కర్ అనే వ్యక్తి తన భార్య సాయి వాణి (31)ని కత్తితో గొంతు కోసి అతి దారుణంగా హత్య చేశాడు.
హత్యకు ముందు భాస్కర్ మొదట తన చిన్న కుమార్తెపై కత్తితో దాడికి ప్రయత్నించగా, చిన్నారి చాకచక్యంగా తప్పించుకోవడంతో తీవ్ర విషాదం తప్పింది. దాడిలో ఆమెకు మూడు చేతి వేళ్లు



తెగిపోయినట్లు పోలీసులు తెలిపారు. భాస్కర్%–%సాయివాణి దంపతుల మధ్య గత కొంతకాలంగా కలహాలు కొనసాగుతున్నాయి. కుటుంబ సమస్యల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు ప్రాథమిక సమాచారం. మృతురాలు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన సాయివాణి గా పోలీసులు గుర్తించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. హంతకుడు భాస్కర్‌ను అదుపులోకి తీసుకొని విచారణ కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

## బండి సంజయ్‌పై కేసు కొట్టివేసిన హైకోర్టు -మరో కేసులో నాంపల్లి కోర్టుకు హాజరైన బండి

హైదరాబాద్,**నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)**
కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం నాడు హైకోర్టు కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ



కేసును కొట్టేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలావుంటే బండి సంజయ్ గురువారం నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. గతంలో తనపై నమోదైన పలు కేసుల నేపథ్యంలో విచారణ కోసం కోర్టు వెళ్లారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ పని చేసిన విషయం తెలిసిందే.ఆ సమయంలో నల్గొండలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అలాగే హుజూర్‌నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల లో బండి సంజయ్ కాన్వాయ్‌పై బీఆర్ఎస్ నేతలు రాళ్ల దాడి చేశారు. నాటి ఘటనల్లో బండి సంజయ్‌పై పోలీసులు మూడు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగానే కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్.. నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. అయితే, విచారణ అనంతరం జనవరి 7వ తేదీకి ఈ కేసును న్యాయమూర్తి వాయిదా వేశారు.

# పుట్టపర్తిలో గడ్కరీ దంపతుల పూజలు



పుట్టపర్తి,**:నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పుట్టపర్తిలోని సాయికుల్వంత హాల్లో జరిగిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దంపతులు పాల్గొన్నారు. సాయి బోధనలు తనపై చూపిన ప్రభావాన్ని, అనుభూతులను గుర్తు చేసుకున్నారు. అంతకుముందు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడ్కరీ మాట్లాడుతూ.. తాను ఎవరికీ బోధించడానికి రాలేదని, ఇక్కడి భక్తి, విలువలు, సేవా భావాన్ని చూసి.. ఎక్కువ పని చేసేందుకు ప్రేరణ పొందడానికే వచ్చానని చెప్పారు. జీవితంలో శాంతి ఎంతో ముఖ్యమని, అది ఉంటే సమస్యలను సులువుగా పరిష్కరించవచ్చని చెప్పారు.

-----------

# డిసెంబర్1న సామూహిహిక వందేమాతరం గీతాలపన

హైదరాబాద్,**నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** డిసెంబర్ 1వ తేదీన పటాన్ చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందేమాతరం 150 వసంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్ చెరు పట్టణంలోని నోవపాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు.30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలాపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పటాన్ చెరు డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ డీఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

---------